నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 6 ఆగస్టు 2024 14పేజీలు

# ప్లాస్టిక్ ఫ్రీగా పయనిద్దాం

- మహిళా స్వశక్తి సంఘాల సభ్యులందరు ప్రజలను భాగస్వాములను చేయాలి
- ఇంటి వద్దే కంపోస్టు ఎరువును తయారు చేసుకోవాలి
- పాఠశాలల్లో కిచెన్ గార్డెన్, హెర్బల్ గార్డెన్ లకు ప్రాధాన్యత ఇవ్వండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య మానకొండూరు



2లో..

## పూడూరులో యువకుడి
# దారుణ హత్య

సూర్య కొడిమ్యాల

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు గ్రామంలో యువకుడు దారుణ హత్య కు గురయ్యాడు. పూడూరు గ్రామానికి చెందిన కందుల రాజశేఖర్ (27) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు గ్రామంలోని బీరప్ప దేవాలయం దగ్గరలో కర్రలతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు.

2లో..





# యాదాద్రి, తిరుమల తరహాలో రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ప్రతిరోజు ఉదయం 10:15 నుంచి 11:15 వరకు.. సాయంత్రం 4:00 నుంచి 5:00 వరకు బ్రేక్ దర్శనం

సూర్య వేములవాడ

8లో..



# వామ్మో.. చిరుత...!

- మూగజీవలపై చిరుతపులి వరుసదాడులు
- నాలుగు రోజుల్లో మూడు మూగజీవాలపై చిరుత దాడి.
- మూడు జీవాలు మృత్యు వాత...!
- భయాందోళనలో గంభీరావుపేట ప్రజలు

సూర్య గంభీరావుపేట

2లో..



## రామగుండం బల్దియాలో అధికారులకు సవాలుగా
# మారుతున్న అక్రమ కట్టడాలు

- జీ+2 అనుమతులు తీసుకొని మూడవ అంతస్తు నిర్మాణాలు
- రోడ్డును కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్

సూర్య-గోదావరిఖని

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు సవాలుగా మారుతున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా గత కొన్ని రోజులుగా అనుమతులు లేని నిర్మాణాలు యదేచ్చగా సాగుతుండడంతో నగరపాలక సంస్థ భారీ మొత్తంలో ఆదాయం (మిగతా 2లో)



- జన్మదిన శుభాకాంక్షలు
- పొలిటికల్
- స్వదేశాగమనం
- లీగల్ ప్రకటనలు
- క్లాసిఫైడ్స్
- పదవీ విరమణ
- ప్రారంభోత్సవం
- శ్రద్ధాంజలి
- సినిమా
- వివాహ మహోత్సవం
- షష్ఠిపూర్తి మహోత్సవం
- అన్ని శుభకార్యాలు

సూర్య
దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి
ప్రకటనల విభాగం
సెల్: 80966 77581

సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు




సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



# ప్లాస్టిక్ ఫ్రీ దిశగా పయనిద్దాం

**సూర్య మానకొండూరు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్చదనం %-% పచ్చదనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మనమందరం ప్లాస్టిక్ ను దూరంగా ఉంచి మన నగరాన్ని, గ్రామాన్ని ప్లాస్టిక్ ఫ్రీ గా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు.సోమవారం మానకొండూరు మండలం అన్నారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్చదనం %-% పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 9 వరకు ఈ స్వచ్చదనం %-% పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులందరు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వారందరు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో బాగస్వాములయ్యేలా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా 740 మరుగుదొడ్లు లేని ఇండ్లు గుర్తించడం జరిగిందని, వాటన్నింటిని వెంటనే మార్కింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రోజువారీ కార్యక్రమాలను గురించి వివరిస్తూ 6న గ్రామంలో ప్రజలకు నల్లాల ద్వారా సరఫరా చేసే మంచినీరు ఎంత స్వచ్ఛంగా ఉన్నాయనే విషయాన్ని మీ ముందే పరీక్షించి నల్లా నీటిపై అనుమానాలను నివృత్తి చేయడం జరుగుతుందని మరియు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటికి మొక్కలను అందించడం జరుగుతుందని తెలియజేశారు. 7వ తేదీన పరిసరాలను పరిశుభ్రం చేసి, 8న జిల్లా



వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఇంటింటి ఫీవర్ సర్వేను నిర్వహించడం జరుగుతుందని, వర్షాకాలం అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాటు గ్రామంలో కోతులు, కుక్కల బెడద ఉన్న చోట జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 9న ప్రభుత్వ కార్యాలయ భవనాలు, పాఠశాలల్లో ను క్లీన్ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, అదే విధంగా మహిళా సంఘాల నేతృత్వంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇళ్లలో తడి-పొడి చెత్తను వేరు వేరుగా ఉంచుకునేలా పిల్లలందరు వారి తల్లిదండ్రులకు తెలియజేయడంతో పాటు ఆచరణలో చూపించాలన్నారు. చెత్తను ఎక్కడ పడితె అక్కడ పడేయకుండా చూడడంతో పాటు తడి-పొడి చెత్తగా వేరు చేసి ఇంటిలోనే కంపోస్టు ఎరువును తయారు చేసుకొనేలా చూడాలన్నారు. కూరగాయలు, ఇంటి సామాన్లు మరియు మాంసాహారం కొనుగోలు చేసినప్పుడు వాటిని ప్లాస్టిక్ కవర్ లో కాకుండా ఇంటి నుంచి వాటి కొరకు సంచులు, డబ్బాలను తీసుకు వెళ్లాలన్నారు. ఇంటి వద్ద ఖాళీ ప్రదేశాలు ఉన్నట్లయితే వాటిలో కూరగాయల పంటలు పండించుకోవాలని, తద్వారా ఎరువులు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని మనం తీసుకోవడంతో పాటు మన కుటుంబానికి అందించుకోగలమన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే - డ్రై డే కార్యక్రమంలో గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని, వర్షాల కారణంగా ఎక్కడ నీరు నిల్వ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పిల్లలు వారు తినే దానికన్నా ఎక్కువగా ఆహారాన్ని తీసుకొని వృదాగా పడేస్తుంటారు, అలా కాకుండా వారు ఎంత వరకు ఆహారాన్ని తీసుకోగలరు తెలుసుకొని అంత మాత్రమే తీసుకునేలా తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై ప్రభుత్వ పాఠశాలల్లో హెర్బల్, కిచెన్ గార్డెన్ లను పెంచేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కరీంనగర్ లో స్వచ్చదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసెలా మనందరం కృషి చేద్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చివరగా ముగ్గులు మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఎదురుగా గల పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపిడిఓ వరలక్ష్మీ, యం పి ఓ కిరణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ అలేఖ్య, వివిధ శాఖల అధికారులు, ఆశా మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం బల్దియాలో అధికారులకు సవాలుగా మారుతున్న అక్రమ కట్టడాలు

***(మొదటి పేజి తరువాయి)***

కోల్పోవలసి వస్తుంది. కొన్ని ప్రాంతాల్లో అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు చేపడుతున్న విషయం తెలుసుకొని వెళ్లిన అధికారులపై కొంతమంది దురుసుగా ప్రవర్తిస్తున్న ఘటనలు సైతం లేకపోలేదు. ఇటీవల అధికారులు కొంత మందికి నోటీసులు జారీ చేసినప్పటికీ వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా నిర్మాణాలు కొనసాగిస్తుండడం, ముఖ్య ప్రజా ప్రతినిధితో కమిషనర్ కు ఆ నిర్మాణానికి వెసులుబాటు కల్పించండి అంటూ లేఖలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అక్రమ నిర్మాణాల వెనుక అధికార పార్టీకి చెందిన నాయకుల పాత్ర కాస్త ఎక్కువగా ఉన్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. కొన్ని సందర్భాల్లో పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది నాయకుల నుంచి వచ్చే ఫోన్ లకు సమాధానం చెప్పలేక ఒత్తిళ్లు తట్టుకోలేక సరిగ్గా విధులు నిర్వహించలేకపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతుంది. ఇక సెట్ బ్యాక్ విషయానికి వస్తే అసలు అది ఒకటి ఉంది అనేది పట్టణ ప్రజలు ఎప్పుడో మర్చిపోయారు అనిపిస్తుంది. పట్టణంలోని 25వ డివిజన్ లో ఏకంగా ఒక బిల్డర్ రోడ్డును కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. 25వ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీకి సంబంధించి ఇంటి నిర్మాణం చేసుకునేవారు అనుమతి సమయంలో రికార్డుల్లో 30 ఫీట్ల రోడ్డు చూపిస్తూ నిర్మాణ సమయంలో మాత్రం 15 నుంచి 20 ఫీట్ల రోడ్డు మాత్రమే విడిచి పెడుతుండడం ప్రత్యక్షంగా కనిపిస్తుంది. బిల్డర్స్ వారి లాభాల కొరకు ఎక్కువ ఎస్.ఎఫ్.టీ చూపెడుతూ ప్రజలను మోసం చేస్తూ నిర్మాణాలు చేపట్టుతుండడంతో భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యతో పాటు ఏదైనా ఫైర్ యాక్సిడెంట్ జరిగితే అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. ఇది ఉండగా జీం2 అనుమతులు తీసుకొని గుట్టుగా మూడవ అంతస్తులు నిర్మిస్తుండడం, అధికారులు నోటీసులు ఇచ్చినా ఒక్క ఫోన్ కాల్ తో సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా ప్రత్యేక టీం ఏర్పాటు చేసి అక్రమ కట్టడాలను నిర్దాక్షిణ్యంగా తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# తాను చదువుకున్న పాఠశాలకు రూ.లక్ష విరాళం అందించిన పూర్వ విద్యార్థిని

**సూర్య కొత్తపల్లి**

గడిచింది 22 సంవత్సరాలైన బోనాల శ్వేత భవిష్యత్తుకు పునాదులు పడింది మాత్రం %ళ్గానీూ% హై స్కూల్ ఎలగందుల. అది తనకు జన్మనిచ్చిన ఊరు. తదనంతరం ఎన్నో ఎన్నెన్నో అవరోధలు ఆటుపోటులు దాటుకుని సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకునే వరకు జరిగిన ఈ ప్రయాణం మూడు దశాబ్దాలు పై చిలికే. అయితే ఈ శుభదినం తన జన్మదినం సందర్బంగా %ళ్గానీూ% హై స్కూల్ ఎలగందుల లో తన వంతు భాద్యతగా పాఠశాల అభివృద్ధి పనుల కోసం అక్షరాలా ఒక్క లక్ష రూపాయలు అందజేశారు.ఈ సందర్బంగా బోనాల శ్వేత మాట్లాడుతూ పాఠశాలతో నాకు తీరలేని ఋణం ఉన్నప్పటికీ ఈ రోజు నా బాధ్యతగా నాకు వీలైంత పరిధిలో ఆర్థికంగా కొంత మొత్తం అందజేసే అదృష్టం కలుగడం తను పుట్టి పెరిగి చదివిన ఈ ఊరి పాఠశాలకు చేసే అవకాశం కలుగడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను. రానున్న కాలంలో కూడా తన వంతు బాధ్యతలు తప్పకుండ తీర్చుకునే దిశగా




ఆలోచన చేస్తా అని తెలియజేశారు.ఈ సందర్బంగా తనకు జన్మనిచ్చిన తల్లితండ్రులకు నన్ను ఈ స్థాయి కి రావడానికి తోడ్పడిన నాకు చదువు నేర్పిన నా గురువులకు నాకు అన్ని రకాలుగా సహకరిస్తున్న నా భర్త శ్రీరాం మధుకర్కి ఇంకా నా మిత్రులు శ్రేయోభిలాషులకు పేరు పేరునా నా కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకున్నానని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనాల నర్సయ్య, బోనాల కనకయ్య ,బైరెడ్డి వంశీ, బోనాల విక్రమ్, బైరెడ్డి చందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరులో యువకుడి దారుణ హత్య

అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించి దారుణంగా హత్య చేశారు.స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించి క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. మృతుడి తల్లి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎసై సందిప్ తెలిపారు. హత్య జరిగిన సంఘటన స్థలాన్ని డిఎస్పీ రఘు చందర్, సీఐ నీలం రవి, ఎస్సై సందీప్, పోలీస్ సిబ్బంది పూర్తి స్థాయిలో పరిశీలించారు. హత్య జరిగిన ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కొంత మంది యువకులు గంజాయి తాగుతున్నారని, గంజాయి తాగటానికి అడ్డాగా చేసుకున్నారని స్థానికులు తెలిపారు.

# వామ్మో.. చిరుత...!

**సూర్య గంభీరావుపేట**

చిరుతపులి సంచారంతో అటవీ ప్రాంతాలకు దగ్గరలో ఉన్న గంభీరావుపేట మండలంలోని గోరంటాల దమ్మన్నపేట, నాగంపేట, జగదాంబతండా గ్రామాలు వణికిపోతున్నాయి.మూగజీవాలపై చిరుత వరుస దాడులకు పాల్పడుతూ స్థానికులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తోంది. నాలుగు రోజుల వ్యవధిలోనే మూడు మూగజీవాలను పొట్టన పెట్టుకుంది చిరుతపులి. శుక్రవారం రాత్రి గోరంటల గ్రామానికి చెందినకొమ్మిరి శెట్టి చంద్రం అనే రైతు కు చెందిన ఆవులపై చిరుత విరుచుకుపడింది. రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి.ఆదివారం రాత్రి దమ్మన్నపేట గ్రామానికి వీరవేణి నారాయణకు చెందిన గేదె పై దాడి చేసి చంపింది. మృతిచెందిన మూగజీవాల శరీరాన్ని చిరుత ఘోరంగా చిదిమేసింది. ఇలా నాలుగు రోజుల వ్యవధిలోనే మూడు మూగజీవాలను బలి తీసుకున్నది చిరుత. మూగజీవాలపై చిరుత వరుస దాడులకు పాల్పడుతుండటంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి గడప దాటి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. పశువులను మేపేందుకు అడవికి వెళ్లాలంటే వణికిపోతున్నారు.ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అంజలి, బిట్ ఆఫీసర్ రమేష్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని పులి పాద ముద్రలు సేకరించి, ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు.

**-అటవీ పరిసర ప్రజలు జాగ్రత్తగా ఉండండి.**



అటవీ పరిసర ప్రాంతాలు గోరంటాల నాగంపేట దమ్మన్నపేట జగదాంబ తండా గ్రామ అటవీ ప్రాంత పరిసరాల్లో సంచరిస్తున్న చిరుతను బంధించేందుకు సీసీ కెమెరాలు, బోన్లు తొందరలోనే ఏర్పాటు చేస్తాము. అటవీ పరిసరాల్లో ఆవులను గేదెలను మేకలను ఎవరు రాత్రి సమయంలో ఉంచకూడదు. ముఖ్యంగా పశువుల గొర్రెలు మేకల కాపరులు అటవిలోనికి వెళ్ళకూడదు. పొలాల దగ్గరికి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలి.చిరుత పులికి రెండు మూడు రోజులు ఆహారం దొరకకపోతే వేరే ప్రాంతానికి వెళ్ళిపోతుంది.

**-అంజలి,అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్**

# కేరళ వరద బాధితులను ఆదుకోండి

## - జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



కేరళ రాష్ట్రం వయనాడులో సోమవారం అర్ధరాత్రి వర్షం చేసిన ప్రళయ నాదానికి ఊళ్ళకు ఊర్లు స్మశానాలు అయ్యాయని, కొండలు అమాంతం వచ్చి ఇళ్లను కబళించాయని వందలాదిమంది చనిపోయారని,ఈ విపత్తు నుండి క్షతగాత్రులను, ప్రజలను కాపాడాలని, బాధితులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం రోజున కేరళ వరద బాధితుల సహాయార్థం కరీంనగర్ కలెక్టరేట్ లో విరాళాల సేకరించారు.ఈ సందర్భంగా వాసుదేవా రెడ్డి మాట్లాడూతు జడివానకు ముంచెత్తిన వరదలకు తోడు కొండచారియలు విరిగిపడి కేరళ రాష్ట్రం వాయనాడుజిల్లా బిక్కుబిక్కుమంటూ వనిగిపోయిందని, ఇప్పటివరకు 300 మంది మరణించారని, అనేకమంది గల్లంతయ్యారని సహాయక చర్యలు అక్కడి ప్రభుత్వం ముమ్మరం చేసిందని గుర్తు చేశారు. 50 శిబిరాల్లో 10,000 మంది బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి విపత్తు సంభవించిన సమయంలో కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పుకొని రాజకీయాలు మాట్లాడడం సరికాదు అన్నారు. యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఈ ప్రకృతి విలయం మాటలకందని మహా విషాదం అన్నారు. వందలాది మంది నిద్రలోనే సమాధి అయ్యారని, మరెందరో గల్లంతయ్యారన్నారు. వందల ఇల్లు పేక మేడల కూలిపోయాయన్నారు. శిథిలాల కింద ఉండి వినిపించే ఆర్తనాదాలు హృదయాన్ని మెలివేస్తూనే ఉంటాయన్నారు. మరు భూమిని తలపిస్తున్న వైనాడు గ్రామాల్లో సైన్యం బాధితులకు బాసటగా నిలిచిందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం ఉదారంగా సహాయం చేయాలని వాసుదేవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు , సుంకరి సంపత్, నరేశ్ పటేల్, పార్టీ నాయకులు వడ్ల రాజు , రాయికంటి శ్రీనివాస్, గోరేమియా,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ప్రభుత్వంపైనే విమర్శలా..?

**- ఉపాధ్యాయులను అవమానించిందే బీఆర్ఎస్ - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుంటుందని, ఉపాధ్యాయుల గౌరవం మరింత పెరుగుతుందని భావించామని, ఇందుకు విరుద్ధంగా విద్యా వ్యవస్థను గత బిఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. గౌరవం పెరగడం ఏమో కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానించిందని మండిపడ్డారు. కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం వెలిచాల రాజేందర్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రమోషన్లు పొందిన 30 వేల మంది టీచర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం బీఆర్ఎస్ కు నచ్చలేదని పేర్కొన్నారు. ఇందులో సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేటు ఉపాధ్యాయులను అవమానించినట్లు ఎక్కడ మాట్లాడలేదని, ప్రభుత్వ పాఠశాలల్లో పీజీలు, పీహెచ్డీలు చేసిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారని పేర్కొన్నారు.



విద్య హక్కు చట్టాన్ని బీఆర్ఎస్ సరిగా అమలు చేయలేక తుంగలో తొక్కిందని, అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పుడు ఆ చట్టం గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవ చేశారు. ఉద్యోగాలు లేకనే నిరుద్యోగులు ప్రైవేట్ పాఠశాలల్లో పాఠాలు బోధిస్తున్నారని, ఇందుకు బీఆర్ఎస్ పాలకులే కారణమని మండిపడ్డారు. ఈ విషయాన్ని మాజీ ఎంపీ వినోద్ కుమార్ గమనించాలని సూచించారు. నిరుద్యోగాన్ని పదండ్ల కాలంలో పెంచిందే బీఆర్ఎస్ అని ధ్వజమెత్తారు.పదేళ్ల కాలంలో ఒక్క జాబ్ ను భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించి విద్యారంగాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ప్రభుత్వంపై తిరిగి విమర్శల చేయడం వారి అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. మీ పాలనలో విద్యారంగంపై ప్రేమ ఉంటే ఒక్క డీఎస్సీని ఎందుకు నిర్వహించలేదు. పదేళ్ల కాలంలో టీచర్ల ప్రమోషన్లు ఎందుకు చేపట్ట లేకపోయారు. విద్యారంగాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేశారో మాజీ ఎంపీ వినోద్ కుమార్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు టీచర్ల వెల్ఫేర్ చట్టం రూపొందించేందుకు బీఆర్ఎస్ కేంద్రం ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తీసుకురావాలని వినోద్ కుమార్ కు వెలిచాల రాజేందర్ రావు సూచించారు. ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ప్రైవేట్ టీచర్ల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఇష్ట రాజ్యాంగ ప్రభుత్వంపై ఏది పడితే అది మాట్లాడితే బాగుండదని బీఆర్ఎస్ నాయకులకు వెలిచాల రాజేందర్ రావు సూచించారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

# పేద దళిత మహిళ పట్ల కర్కశంగా వ్యవహరించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- AIAYS జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి**

**సూర్య తిమ్మాపూర్**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో వున్న షాద్ నగర్ పట్టణంలో పేద దళిత మహిళ పట్ల దొంగతనం అనే నెపంతో మహిళ పట్ల కర్కశంగా వ్యవహరించి అకారణంగా ఆమెను చిత్రహింసలు గురిచేసి మహిళ అని చూడకుండా ఆమెపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణ రహితంగా కొట్టిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనర్ పరిధిలో ఉన్న షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన రవీందర్ అనే వ్యక్తి తన ఇంట్లో బంగారం, డబ్బులు పోయాయని గత నెల 24 న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుగా ఆ మరునాడు తన ఇంటి ముందు కొంత బంగారం, డబ్బులు ఉండగా చూడాడనికి వెళ్ళగా ఆమెను నువ్వే దొంగతనం చేసేవని రవీందర్ తోపాటు అతని కుటుంబ సభ్యులు దాడి చేశారు. దీంతో దొంగతనం అనే అభియోగంతో స్థానిక పోలీస్ స్టేషన్ వారు విచారణ పేరుతో రోజంతా మహిళ ను విచక్షణ రహితంగా కొట్టడమే



కాకుండా అమానుషంగా దుస్తులు విప్పించి నెక్కర్ వేపిచ్చి బాధిత మహిళ పట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. అంతేకాకుండా బాధితురాలు పై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించగా దెబ్బలు తట్టుకోలేక పోగా దాహం వేస్తే నీళ్లు తాగించి మరీ కోటింగ్ ఇస్తూ,బూటు కాళ్లతో తొక్కి బెల్ట్ లతో చితకబాదుతూ నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడికి చిత్రహింసలకు గురిచేశారు.బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు నిర్దాక్షిణ్యంగా ఓ దళిత మహిళను మగ పోలీసులతో చిత్రహింసలకు గురి చేశారు. నిజం ఒప్పుకోవాలని తన కన్న కొడుకు ముందే తల్లిని దారుణంగా కొట్టారు కొట్టిన దెబ్బలకు బాధిత మహిళ స్పృహ తప్పి మూర్ఛపోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదుదారుడితో బాధితురాలి తలకు కాళ్లకు జండ్ బామ్ వ్రాయించారు.ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో ఇంట్లో వేదన అనుభవిస్తుంది. ఇంత పెద్ద సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా విచారణ పేరుతో తీవ్రంగా హింసించి విచక్షణారహితంగా కొట్టిన సిఐ పై కేవలం బదిలీ అని ఉన్నతాధికారులు చేతులు దులుపుకోవడం సమంజసం కాదని అన్నారు. కావున ఇట్టి ఘటనపై ప్రభుత్వం మరియు పోలీస్ పెద్దలు తక్షణమే స్పందించి బాధిత మహిళ కు న్యాయం చేయడం తోపాటు బాధితురాలు పట్ల అమానుషంగా ప్రవర్తించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ తోపాటు మరో నలుగురు పోలీసులను ని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు ఏవి

**- కెవిపిఎస్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సి పి కి వినతి.**

**సూర్య కొత్త పెల్లి / రామడుగు**



రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన ఎరుకల కులానికి చెందిన కుతాడి కనకయ్య ను గొర్రెల దొంగతనం ఒప్పుకోవాలని పలు మార్లు పోలీస్ స్టేషన్ కు పిలిపించి థర్డ్ డిగ్రీ ప్రయోగించి విచక్షణ రహితంగా కొట్టిన రామడుగు ఎస్ఐ మామిడాల సురేందర్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి తిప్ప రపు సురేష్, బీఆర్ఎస్ చొప్పదండి నాయకుడు కట్టెకోల లక్ష్మణ్ కుమార్, కొంపెల్లి సాగర్, శ్రీనివాస్ , తిరుపతి బృందం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుతాడి కనకయ్య ఎరుకల కుటుంబంపై రామడుగు పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన వారిపై నేటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని అడిగారు. బాధితులకు రామడుగు ఎస్ఐ నుండి ప్రాణహాని ఉందని ఎస్సైబాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. రాముడుగు ఎస్సైని సస్పెండ్ చేయాలని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల దశల వారి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# తహసీల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ తహసీల్దార్ గా భాధ్యత లు తీసుకున్న విజయ్ కుమార్ కు తిమ్మాపూర్ బీజేపీ నాయకులు పూల మొక్క ఇచ్చి సోమవారం శు భాకాంక్షలు తెలిపారు.మండలంలో ప్రజలెదుర్కొంటున్న వివిధ సమస్యల విషయంలో సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను కోరారు.వీరిలో బీజేపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బుర్ర శ్రీనివాస్,ఎడ్ల భూంరెడ్డి,మాడిశెట్టి వెంకటేష్,చింతం లక్ష్మణ్,ఉప్పులేటి జీవన్,అనిల్,పండుగ రాజయ్య తదితరులు ఉన్నారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయం మంకమ్మతోటలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి శనిగారపు రజినీకాంత్ హాజరు అయినారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి శనిగారపు రజినీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఉన్న పరిస్థితి ఉంది. రియంబర్స్మెంట్ రాక కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల యొక్క సర్టిఫికెట్స్ రియంబర్స్మెంట్ కడితేనే ఇస్తామని వేధిస్తున్న పరిస్థితి ఉంది. కావున పెండింగ్ బకాయనలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా చాలావరకు ప్రభుత్వ పాఠశాలలో శిథిలావ్యస్థలో ఉన్నాయి కావున వాటికి సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళు అద్దె భవనాలలో అరకోర వసతులతో అనేక ఇబ్బందులు విద్యార్థులు పడుతున్న పరిస్థితి జిల్లాలో ఉంది కావున సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటింగ్ చార్జీలను పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వం కనీసం విద్యా శాఖ మంత్రిని కేటాయించిన పరిస్థితి లేదు. విద్య పైన కనీసం అసెంబ్లీ లో చర్చ పెట్టకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. కావున వెంటనే విద్యా శాఖ మంత్రిని కేటాయించాలి అని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపెల్లి పూజ, జిల్లా ఉపాధ్యక్షులు పొడిశెట్టి అభిలాష్, వినయ్, సహాయ కార్యదర్శి శ్రీజ , ఇసాక్ , జిల్లా కమిటీ సభ్యుల రత్నం సురేష్, గట్టు ఆకాశ్, రక్షక్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మనగర్ నూతన కార్యదర్శిగా బి శ్రీనివాస్

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ నూతన కార్యదర్శిగా బి శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన కార్యదర్శుల బదిలీల నేపథ్యంలో మహాత్మా నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రణీత్ మానకొండూరు మండలం ఉటూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా బదిలీ కాగా యస్వాడ గ్రామపంచాయతీ గన్నేరువరం మండలం నుండి బి. శ్రీనివాస్ మహాత్మానగర్ గ్రామ కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ మహాత్మా నగర్ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# స్వచ్ఛధనం పచ్చదనంతో పేటను పరిశుభ్రం చేయాలి

**- షెడ్యూల్ ప్రకారం ప్రతి వార్డులో కార్యక్రమాలు చేపట్టా**

**- ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ రుద్ర రాజు....**

**సూర్య కొత్తపల్లి**

నేటి నుంచి 9వ తేదీ వరకు జరిగే స్వచ్ఛద నం పచ్చదనం కార్యక్రమంతో కొత్తపల్లి పట్టణాన్ని పరిశుభ్రం చేయాలని కొత్తపల్లి మున్సిపల్ చైర్పర్సన్ లిరుద్ర రాజు...లి పిలుపునిచ్చారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లిస్వచ్ఛదనం పచ్చదనంలి కార్యక్రమాన్ని సోమవారం స్థానిక సంగం చౌరస్తాలో ప్రారంభించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్ర రాజు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రభుత్వం పరిగణించి స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. పరిశుభ్రతకు చిరునామా మహిళలని మహిళలతోనే ప్రతి ఇల్లు శుభ్రపడుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు కొత్తపల్లి పట్టణములో అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుత ంద న్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ సిబ్బంది,, మెప్మా సిబ్బంది కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయాలన్నారు. కొత్తపల్లి పట్టణాన్ని సుందరమైన పరిశుభ్రమైన పచ్చని పట్టణంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ గారు కౌన్సిలర్లు,, మరియు కోఆప్షన్ సభ్యులు,, ఆర్పీలు,, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలు మున్సిపల్ జవాన్లు, మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మన ఇంటి లాగే గ్రామాన్ని స్వచ్ఛంగా పచ్చగా పరిశుభ్రంగా ఉంచాలి

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ప్రతి ఇల్లు, గ్రామం, పట్టణం స్వచ్ఛంగా.. పచ్చగా ఉండాలని కలెక్టర్ బి , సత్య ప్రసాద్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం.. స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జగిత్యాల మండలంలోని లక్ష్మీపూర్ లో కార్యక్రమాన్ని చేపట్టగా, కలెక్టర్ బి, సత్య ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం లక్ష్మీపూర్ లో గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు చేపట్టిన ర్యాలీ లో కలెక్టర్, డీపీఓ రఘు వరుణ్, మహిళా సంఘాల బాధ్యులు, విద్యార్థులు పాల్గొని, నినాదాలు చేశారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో ఆగస్టు 5 నుంచి 9 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి రఘు వరుణ్ వివరించారు. పలువురు రైతులకు సేంద్రియ ఎరువుల పంపిణీ చేశారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అన్నారు ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని



అమలు చేస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మిగిలిన ఆహారం తడి చెత్తను వేరువేరుగా చేసి ట్రాక్టర్ లోని వెయ్యాలని వీధిలో గాని డ్రైనేజీ గాని పడేయరాదని, కోతుల బెడద నుండి పరిశుభ్రంగా ఉండడం వల్ల తగ్గించవచ్చు అని సూచించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలు లో పాల్గొని పలువురి పిల్లలకు అన్న ప్రాసనం చేశారు.స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో మంచి ఫలితాలు సాధించాలని, నర్సరీ లో మంచి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన మేర గ్రామంలో పచ్చదనం పెంచేందుకు ప్రణాళిక రూపొందించాలని అన్నారు.నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను ప్రతి రోజు పక్కాగా నిర్వహించి రాష్ట్రంలోనే మన జిల్లా ప్రధమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని , ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలనీ సూచించారు. ఈ కార్ర్యమంలో ఆర్టీవో మధు సూదన్, జిల్లా సంక్షేమ అధికారి నరేష్, డిపిఓ, రఘు వరుణ్, ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఇష్టపడి

## చదివితేనే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు

**-మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆడిటోరియం,మినరల్ వాటర్ ప్లాంట్,ఐ.ఎఫ్.పి ప్యానెల్ ను రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,రాయికల్ ఎస్సై అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి వసతులు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని, విద్యార్థులంతా ఇష్టపడి చదివి, తమ లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులలో దాగి ఉన్న కళలను వెలికి తీయడానికి ఆడిటోరియం ఎంతగానో ఉపయోగపడుతుందని,ఇలాంటి వసతులు ఏర్పాటుచేసిన పాఠశాల యాజమాన్యాన్ని అతిథులు అభినందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎస్సై అశోక్ ని,ఆర్టిస్ట్ మారుతిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర ఆలయంలో అన్నదానం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామంలో అతిపురాతనమైన శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో ప్రతీ నెల మొదటి సోమవారం అన్నదానం నిర్వహించగా గ్రామానికి చెందిన బద్దం చందు భవిష్య దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల అయోధ్య గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు నంధగిరి రవీందర్ కి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 75 వేల రూపాయల ఎల్ ఓ సి నీ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## తుంగూరులో కార్గో సేవలు ప్రారంభం

**సూర్య బీర్పూర్**



బిర్పూర్ మండలం తుంగూరు లో కార్గో లాజిస్టిక్ సేవలు కరీంనగర్ ఏటీఎం లాజిస్టిక్ మేనేజర్ వి రామారావు ఆదేశానుసరం సెల్ఫ్ టీం లీడర్ రాజు, బి రమేష్ బి వేణుగోపాల్ సోమవారం ప్రారంభించారు. ఇట్టి కార్గో సేవలు తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రలో కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. బీర్పూర్ మండల ప్రజలు, చుట్టుపక్కల గ్రామ ప్రజలు కార్గో లాజిస్టిక్ సేవలను వినిగించుకోవాలని వేగంగా భద్రంగా మీకు చేరువగా పార్సల్ ను అతి త్వరలో అతి తక్కువ ధరలో పంపబడునని వివరించారు. తుంగూర్ ఆర్ టి సి కార్గో ఏజెంట్ రెచవేణి శ్రీనివాస్ సెల్ 9705161 800 లో సంప్రదించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణరావు, తుంగూరు మాజీ ఎంపిటిసి మల్లేశ్వరి తిరుపతి,బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఆడపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నంలావణ్య**

**సూర్య కోరుట్ల**



పట్టణంలోని ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అన్నారు. సోమవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ ,మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తో ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేయనైనది. ఈ సందర్భంగా చైర్పర్సన్అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంటి లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అలాగే మున్సిపల్ ఆటో కు తడి ,పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, చెట్లను విరివిగా పెంచుతూ వాటిని సంరక్షించాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్లు పుప్పాల ఉమా దేవి, గుండోజి శ్రీనివాస్ ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ ,కాంగ్రెస్ నాయకులు ఆడెపు మధు, మహమ్మద్ అబ్దుల్ నయీమ్, ఎంఐఎం ఇంచార్జ్ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రఫీ, మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్ ,మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ,మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## చిట్టీల నిర్వహకుడిపై చీటింగ్ కేసు

**సూర్య మల్లాపూర్**

మండలంలోని మొగిలిపేట గ్రామంలో అక్రమంగా చిట్టీలు నిర్వహిస్తూ పెట్టుబడి పెట్టిన డబ్బులు తిరిగి చెల్లించడం లేదని గ్రామానికి చెందిన సంగం పెద్ద గంగారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నిర్వాహకుడు ఆకుల గంగాధర్ పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఎరక్కపోయి ఇరుక్కున్నట్లు అక్రమ చిట్టీల నిర్వహణలో డబ్బులు పెట్టుబడులు చేస్తూ ప్రజలు మోసపోవద్దని అన్నారు.

## తల్లిపాలతో రోగ నిరోధక శక్తి

**- మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతీ లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



తల్లిపాలతో శిశువుల్లో రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి అన్నారు .తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జగిత్యాల పట్టణంలోని మైనార్టీ కమిటీ హాల్లో సోమవారం వారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మహిళలకు తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఆడువాల్ జ్యోతీ మాట్లాడుతూ మహిళ ప్రసవం అయిన గంటలోనే వచ్చే ముర్రుపాలను శిశువులకు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. ప్రతీ తల్లి శిశువు పుట్టిన ఆరు నెలల వరకు తప్పనిసరిగా పాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యతను, బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రు పాల ప్రాముఖ్యతను గర్భిణీలకు, బాలింతలకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ టీం వారి సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్స్ సాహెరా భాను, ఆసియా సుల్తానా, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, ఏఎంఎమ్ లు కిషోర బాలికలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**సూర్య జగిత్యాల 04**



అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని జగిత్యాల జర్నలిస్టులు స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద చేపట్టిన దీక్ష కు జగిత్యాల జిల్లా బిసీ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని లేదంటే ఈ దీక్షలు ఇలాగే నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జీకూరి శ్రీహరి, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్, వల్లంపల్లి గ్రామాలలో స్వచ్ఛదనంబిపచ్చదనం కార్యక్రమాలు సోమవారం రోజు ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్ లు జీ.ఆనంద్, ముభిన్ ల ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుధ్యం,త్రాగు నీటిసరఫరా,,మురికి కాలవలో నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయటం, రోడ్ల పై నీరు నిల్వ ఉన్న గుంతలను పూడ్చడం,సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన,రోడ్లపై తిరిగే వీధి కుక్కల నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు ప్రవీణ్ కుమార్,ఎస్ డీ ఇసాక్,ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్ లు,వి ఓ ఏ లు అంగన్వాడి టీచర్ లు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా స్వచ్ఛదనం -పచ్చదనం

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## -స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలి
## -ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి స్వచ్ఛదనం - పచ్చదనం అవగాహన ర్యాలీ

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పారిశుద్ధ్య నిర్వహణ, గ్రీనరీ పెంపు లక్ష్యాలుగా ప్రభుత్వం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిందని, మన జిల్లాలో ఈ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని పెద్దపల్లి పట్టణంలో ప్రారంభించారు. పెద్దపెల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అమర్ నగర్ చౌరస్తా, మసీదు, జెండా, సివిల్ ఆసుపత్రి మీదుగా మళ్లీ ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం క్రింద ఆగస్టు 5 నుంచి 9 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలను మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ గ్రీనరీ పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగవతం చేయాలని లక్ష్యంతో ముందస్తుగా ర్యాలీ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం – పచ్చదనం ర్యాలీలో వివిధ పాఠశాల విద్యార్థులు, కళాకారులు, మెప్మా మహిళా సంఘాల పెద్ద ఎత్తున పాల్గొన్నాయని, వీరు ఇంటికి వెళ్లిన తరువాత ఆ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గ్రీనరీ పెంచే దిశగా మొక్కలు నాటి వాటిని పూర్తి స్థాయిలో సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని ఆయన కోరారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను ప్రతి రోజు పక్కాగా నిర్వహించి రాష్ట్రంలోనే మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛదనం – పచ్చదనం వ్యాస రచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులు, గర్భిణీలు,బాలింతలు హాజరయ్యారు. గర్భిణీ, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రు పాలపై అవగాహణ కల్పించారు. ఆనంతరం గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సందీప్, ఏఎన్ఎం సునీత, అంగన్వాడి టీచర్లు రాజమణి, శ్రావణి వివో రజిత, కవిత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లుల తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షకు 232 మంది హాజరు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సోమవారం జరిగిన ఉపాధ్యాయ నియామకాల డీఎస్సీ పరీక్షకు 232 మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి రెడ్డి మాధవి తెలిపారు. మొత్తంగా 309 మంది అభ్యర్థులకు గాను 232 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యా శాఖ పరంగా ఒక అబ్జర్వర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, సోమవారం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డి.ఈ.ఓ. తెలిపారు.

## సంపూర్ణ ఆరోగ్యం ముర్రుపాలతోనే సాధ్యం

**సూర్య ముత్తారం**



సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి మర్రుపాలతోనే సాధ్యమని అడవి శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి, ఏఎన్ఎం సునీత ఉన్నారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో సోమవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం, పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లలిత, శోభారాణి, లక్ష్మి, ఆశా కార్యకర్తలు రజిత, జ్యోతి, శశికళ, ఆయాలు మెర్గు పోశాని, మద్దెల పోశాని, గర్భిణులు, పిల్ల తల్లులు పాల్గొన్నారు.

## మొక్కలు విరివిగా నాటాలి

### - మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో గంగయ్య

**సూర్య-పెద్దపల్లి రూరల్**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో రోడ్ల ప్రక్కకు, ఖాళీ స్థలాల్లో మొక్కలు విరివిగా నాటాలని మండల ప్రత్యేక అధికారి, ఆర్డీవో గంగయ్య అన్నారు. మండలం లోని సబ్బితం, రంగపూర్ గ్రామాల్లో 5 రోజుల స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు మానవ మనుగడకు దోహదపడుతయని అన్నారు. అలాగే గ్రామంలో వార్డులు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీ వో ఫయాజ్ అలీ, ఏ పీవో రమేష్ బాబు, టి ఏ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శిలు గుమ్మడి సదయ్య, అఫ్జల్ పాషా, ఆశా కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## చేరికలపై యువమోర్చా దృష్టి సారించాలి

### -బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజగోపాల్

**సూర్య-పెద్దపల్లి టౌన్**



భారతీయ జనతా పార్టీలో యువతకు అత్యధిక ప్రాధాన్య ఉంటుందని అందుకే పార్టీలో యువ నాయకులకు కొదవ లేదని బిజెపి పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ అనుబంధ యువజన విభాగం మోర్చాల అధ్యక్షులను నియమించిన ఆయన సోమవారం వారికి నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ, జాతీయభావాలు, నిబద్ధత గల యువతను పార్టీలోకి తీసుకురావడానికి యువమోర్చాల నాయకులు పని చేయాలని పిలుపునిచ్చారు. కొత్తవారి చేరికలపై యువనేతలు దృష్టి సారించాలని తెలిపారు. పార్టీని సంస్థాగత మరింత బలోపేతం చెయడంలో భాగంగా నూత అధ్యక్షులను నియమించినట్లు పేర్కొన్న ఆయన, రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటుతామని ధీమా వెలిబుచ్చారు. అనంతరం యువమోర్చా పట్టణ అధ్యక్షుడుగా కుక్క వంశీ, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా పెరిక సాగర్, మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా కాసింబాబుకి నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, సంపత్ రావు, ఈర్ల శంకర్, పెంజర్ల రాకేష్, శ్రీనివాస్ యాదవ్, అనాసి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్గా శోభాశంకర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి / సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్గా శోభా శంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సిడిఎంఏలో మెప్మా డైరెక్టర్ గా పనిచేసిన శోభాశంకర్ సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, రాజమల్లును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ శోభాశంకర్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ పాలకవర్గ సభ్యులతో కలిసి మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన విద్య విధానంపై అవగాహన కార్యక్రమం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నూతన విద్యా విధానంపై మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని క్రిసెంట్ పాఠశాల, బీఈడీ కళాశాల విద్యార్థులకు నూతన విద్యా విధానం ఉన్నత విద్య, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్కాలర్షిప్ ల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయ అరుణ మాట్లాడుతూ ఉన్నత విద్యలో వస్తున్న మార్పులు, ప్రభుత్వం నుండి వచ్చే స్కాలర్షిప్ ల యొక్క ప్రాముఖ్యత, మహిళా సాధికారత నేపథ్యం గురించి వివరించారు. జెండర్ స్పెషలిస్టులు సుచరిత, సిహెచ్ స్వప్న మాట్లాడుతూ లింగ వివక్షత, లింగ నిర్ధారణ సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లు, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ ఎస్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అయాస్, ప్రిన్సిపాల్ జవ్వాజి రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ జెబా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపల్లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహణ

**సూర్య మంథని**



స్వచ్ఛదనం– పచ్చదనంలో భాగంగా మున్సిపల్ కార్యాలయము ఆవరణలో అంగన్వాడి టీచర్స్ , మెప్మా ఆర్పిస్ , ఆశా వర్కర్స్, ఏఎన్ఎం,విద్యార్థులతో మున్సిపల్ చైర్ పర్సన్ పెంట్రి రమ సురేష్ రెడ్డి అధ్యక్షతన కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక అయ్యప్ప గుడి ఆవరణలో మొక్కలు నాటి, మున్సిపల్ కార్యాలయం నుండి బస్ డిపో రోడ్డు వరకు వెళ్ళి అంబేద్కర్ చౌరస్తా లో అందరూ కలిసి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛదనం – పచ్చదనం ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ రమాదేవి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛత పాటించాలని, అలాగే ఇంటికో రెండు చెట్లు నాటి పచ్చదనం పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమ నాయక్ , మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి – పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర – శంకర్, కొట్టే పద్మ – రమేష్, వి. కే రవి, వేముల లక్ష్మి – సమ్మయ్య, మరియు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, పలువురు నాయకులు, అధికారులు, మెప్మా ఆర్పిస్, ANM, ఆశ వర్కర్స్, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన కమాన్ పూర్ వేద పండితులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెరికాలోని న్యూ జెర్సీలో కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన వేద పండితులు సముద్రాల వేణుగోపాల చారి స్వాగతం పలికారు. అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డిని అమెరికాలోని న్యూ జెర్సీ ఎడిషన్ లో గల సాయి దత్త పీఠం శివ విష్ణు టెంపుల్ నుండి వేదమంత్రాలు పలికారు. అలాగే ఆయనతోపాటు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అమెరికా పర్యటనలో ఉన్నారు.

# వినోదబరితమైన కార్యక్రమాలతో మానసిక ఒత్తిడిని జయించవచ్చు

**- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి - ఆనందోత్సవాన్ని నింపిన అల్ఫోర్స్ ఎక్సెల్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వినోదబరితమైన కార్యక్రమాలతో చాలా ఆనందం కల్గడమే కాకుండా వివిధ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా మానసికంగా వస్తున్న ఒత్తిడిని జయించవచ్చని, చక్కటి వాతావరణాన్ని ఏర్పాటు చేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ లో ఒక ప్రవేట్ వేడుక మందిరంలో ఆకాశమే హద్దుగా ఎక్సెల్ పేరుతో వైభవంగా నిర్వహించినటువంటి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనారు. చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూల మాల వేసి సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చాలా మంది యువకులు తీవ్ర ఒత్తిడికి గురవడం చాలా విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు. చక్కటి ప్రణాళికలతో కార్యక్రమాలతో రూపొందించి లక్ష్యాలను చేరుకోవాలని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లిలకు కావల్సిన వనరులను సమకూర్చి వారిని అగ్రశ్రేణిలో నిలుపేందుకు ప్రోత్సాహం అందించి సాధించే దిశగా పయనించాలని సూచించారు. మన దేశం నుండి రాష్ట్ర ప్రతినిధులు అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తు విద్యార్థులను ఎల్లపుడు ప్రోత్సహిస్తూ వారికి ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తున్నారని చెప్పారు. వివిధ పనులకు ఆకర్షితులై ఉజ్వల భవితన్ను వృదా చేసుకోవద్దని చెప్పారు. చిన్ననాటి నుండే ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి ప్రతీకగా ఉండాలని చెప్పారు. విద్యార్థులు సంచలన విజయాలను నమోదు చేయడం చాలా అభినందనీయమని, మొదటి నుండే ఉత్తమంగా వ్యవహరిస్తు చాలా చక్కటి పేరు ప్రఖ్యాతలను స్వంతం చేసుకోవడం వారి వ్యవహారా శైలికి ఒక గొప్ప నిదర్శనమని అభివర్ణించారు.గత 35 సం.లుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు స్ఫూర్తిదాయకంగా ఎటువంటి ఆటంకం లేకుండా కృషి చేస్తున్నదని, విద్యాభివృద్ధికై నూతన ఒరవడిని సృష్టిస్తు సమాజంలో వెలుబడుతున్న మార్పులకు అనుగుణంగా, ప్రవేశపెడుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడమే కాకుండా సంచలనాత్మక విజయాలను నమోదు చేస్తు నూతన అధ్యాయాలకు భీజం పోస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అన్ని రకాలుగా అభివృద్ధి పరచడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఓ మై ఫ్రెండ్, జయ్ సియరామ్ జయ్ జయ్ సియరామ్, గువ్వాగో రింకతో, చలియా చలియా... నృత్యాలు చాలా అలరించాయి. వివిధ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో సీట్లు పొందిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా తల్లిదండ్రుల ఆశయాలను ఎప్పటికప్పుడు సాధిస్తు వారి దృష్టిలో అత్యుత్తమ పిల్లలుగా ఖ్యాతి ఘడించి చక్కటి స్థానంలో ఉండాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, అధ్యాపకలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ లేని రెస్టారెంట్లు సీజ్

**సూర్య-గోదావరిఖని:**



ప్రమాదకరమైన, ప్రమాదకర వాణిజ్య లైసెన్సులు(డిఅండ్ఓ) లేకుండా నడిపిస్తున్న రెండు రెస్టారెంట్లను ఆదివారం రామగుండం నగరపాలక సంస్థ అధికారులు సీజ్ చేశారు. ఎన్టీపీసీ లోని ఎఫ్.సి.ఐ క్రాస్ రోడ్ లోని శాన్వీ ఫుడ్ లాంజ్, అదే ఏరియాలోని సాంప్రదాయ రెస్టారెంట్ లు గత కొన్ని నెలలుగా చెల్లుబాటులో డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ లేకున్నప్పటికీ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయం గమనించి నగర పాలక సంస్థ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీస్ లకు సదరు రెస్టారెంట్ల నిర్వాహకుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడం తో నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు ఆ రెండింటిని సీజ్ చేసినట్లు హెల్త్ అసిస్టెంట్ కిరణ్ తెలిపారు.

## లింగంపేట గ్రామ శివారులో టేకు కలప పట్టివేత

**- ఫారెస్ట్ అధికారులపై దాడికి దిగిన దుండగులు**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లోని లింగంపేట గ్రామ శివారులో టేకు కలపను పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు, ఈ క్రమంలో దుండగులు మా పైన దాడికి పాల్పడ్డారని చందుర్తి బీట్ ఆఫీసర్ శేఖర్ తెలిపారు. లింగంపేట గ్రామ స్థానికుల నమ్మదగిన సమాచారంతో అలాగే వారి సహాయంతో టేకు కలపను పట్టుకోవడం జరిగిందని తెలిపారు, దాడికి యత్నించడంతో బీట్ ఆఫీసర్ పోలీస్ వారి టోల్ ఫ్రీ నెంబర్ అయినా 100 కు కాల్ చేయడంతో పోలీసు వారు సంఘటన స్థలానికి చేరుకున్నారని వారి సహాయంతో పట్టుకున్న కలపను లింగంపేట గ్రామపంచాయతీలో భద్రపరిచామని అన్నారు. ఫారెస్ట్ సిబ్బంది పై దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేపిస్తామని ఫారెస్ట్ సిబ్బంది రాజశేఖర్ తెలిపారు.

## నేడు దుర్గాభవానీకి 108 చీరేలతో అలంకరణ

**- అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజలు**

**సూర్య కొత్తపల్లి**

శ్రావణమాసోత్సవాలలో భాగంగా కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో మంగళవారం దుర్గాభవానీ అమ్మవారిని 108 చీరేలతో అలంకరించి, ప్రత్యేక పూజలతోపాటు సౌందర్య లహరి పారాయణం. అమ్మవారి సన్నిధిలో కుంకమ పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ తెలిపారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## పరిసరాల పరిశుభ్రత,పచ్చదనం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**- మల్కాపూర్ లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్**

**సూర్య కొత్తపల్లి**

సోమవారం నుండి ప్రారంభమైన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మాల్కాపూర్ గ్రామంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు.గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఇంటి పరిసరాలలో చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. కూలర్లలో ఇతర పాత్రలలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలతో డెంగీ జ్వరాలు వస్తాయని ఉపయోగించని వాటిలల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని వ్యర్థాలను ఖాళీ ప్రదేశాలలో వేయకుండా గ్రామ పంచాయితీ చెత్త సేకరణ బండ్లలో వేయాలని నరేందర్ రెడ్డి అన్నారు.చీకటిగా ఉన్న గ్రామ కూడళ్లలో సుడా నుండి హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తామని అవసరమైన చోట సిసి రోడ్లు మురుగు కాల్వల నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభు,హెడ్మాస్టర్ సదేశ్ కుమార్,ఏపిఓ స్రవంతి,పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి ఈశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షుడు కాశిపాక శంకర్,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## జమ్మికుంటలో స్వచ్ఛదనం - పచ్చదనం

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో 22, 19 వార్డులో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ ఆయాజ్, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సోమవారం నుండి ఐదు రోజుల వరకు స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది. రోడ్లు శుభ్రపరచుట, దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ నీళ్లు నిలువచోట వేయడం, అంగన్వాడి సెంటర్ ను సందర్శించడం, ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజన్ వ్యాధులు రాకుండా ఉండడం కోసం అవగాహన కల్పించడం, పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ శ్రీకాంత్, 19 వ వార్డు ఆర్పీలు జేరిపోతుల సృజన, భాను, అంగన్ వాడి టీచర్ రమ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ జవాన్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛదనం - పచ్చదనం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం జమ్మికుంట మండలం లోని అన్ని గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించుట, ర్యాలీ నిర్వహించడం, మొక్కలు నాటడం, ప్రభుత్వ సంస్థల్లో ఆవరణ శుభ్రం చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి ఎస్. కిరణ్ ప్రకాష్ , భూసేకరణ డిప్యూటీ కలెక్టర్, ఎంపిడిఓ కే. భీమేష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ జయంతి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకల పోస్టర్ ను సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ వద్ద గౌడ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు అనుపురం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ ఈనెల 11న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. గౌడ కుల సంఘ నాయకులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల వివిధ గ్రామాల గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పత్తి, వరి పొలాలపై రైతులకు అవగాహన సదస్సు

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో సోమవారం క్లోరోఫిల్ ఆర్గానిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో పత్తి, వరి పొలాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వరిలో వచ్చే మొగి పురుగు, అగ్గి తెగుల నివారణకు, వరిలో అధిక పిలకలు రావడానికి వసుధ 1కేజీ, క్లెన్సర్ 4కేజీ, మొగి పురుకు గుళికలు వరిలో వచ్చే అగ్గి తెగులు ం జింక్ ం పురుగు నివారణకు త్రీ, పత్తి పంటకు కావాల్సిన రసం పీల్చే పురుగులకు కాయ తొలుచు పురుగులకు గోల్డ్ లీఫ్, విటమిన్ ఎస్పి, ప్రొడక్ట్స్ రైతులు వాడుకోవాలని సూచించారు. కంపెనీ యొక్క ప్రొడక్ట్స్ రైతులకు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, పత్తి, కూరగాయలు పళ్ళతోటలకు కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా క్లోరోఫిల్ ఆర్గానిక్స్ వారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏరియా మేనేజర్ మహిపాల్ మాట్లాడుతూ మొగి పురుగు, అగ్గి తెగులు నివారణకు కావలసిన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యవంతంగా రైతులకు ఆరోగ్యకరమైన జీవితం ఒక సేంద్రీయ ఎరువుల వినియోగించిన ఆహారం తీసుకోవడం మాత్రమే అన్నారు. అలాగే భూసారం పెరిగి మొక్కలు ఆరోగ్యవంతంగా ఉండి అధిక దిగుబడులు వస్తాయని, పైరు వేపుగా పెరిగి అధిక దిగుబడి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి దొడ్డే రాజేందర్, మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు, డీలర్ బైరెడ్డి కిరణ్ రెడ్డి, ( కిరణ్ రెడ్డి అగ్రి ట్రేడర్స్ ) గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య దినపత్రిక

www.suryaa.com

# రాజన్నసిరిసిల్ల

మంగళవారం 6 ఆగష్టు 2024 7


# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - స్వచ్ఛదనం, పచ్చదనం ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ చౌక్ నుండి బద్ది పోచమ్మ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ తో కలసి స్వయాన పరిసరాలు పరిశుభ్రం చేశారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం చేస్తున్న సందర్భంగా వేములవాడ పట్టణంలో ప్రారంభించుకోవడం సంతోషకరం అన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని చిన్నప్పుడు పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నామన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మన చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెట్లను పెంచడం వలన స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించి మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.గ్రామాల్లో అడవులు అంతరించిపోతున్నాయని,పట్టణంలో చెట్లు చెట్లు నశించి పోవడం మూలాన వాతావరణం లో కార్బన్డయాక్సైడ్ స్థాయి పెరిగే ప్రమాదం ఉందన్నారు.కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. వచ్చాం వెళ్ళాం అని కాకుండా ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, మనం పెట్టె చెట్లను కాపాడుకోవాలని, దీని ద్వారా రానున్న తరాలకు ఎంతో మేలు చేసిన వారిమీ అవుతామని సూచించారు. గతంలో గ్రామాల్లో అందరూ కలసి ఏ కార్యక్రమాన్నైనా ఒక పండుగ వాతావరణంలా జరుపుకునేది కానీ నేడు ప్రతి కార్యక్రమంలో కొందరే భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. మనం చేపట్టపోయేఏ కార్యక్రమంలో ప్రజలను కూడా భాగస్వామ్యం చెయాలని, పట్టణంలో ఒక వైపు పెద్ద చెట్లు కరెంటు తీగలున్నవైపు వైపు పుల చెట్లు పెట్టాలన్నారు. తద్వారా పట్టణం ప్రతి వార్డులులోఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. నాటిన మొక్కలకు టి గార్డ్ ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక యజ్ఞం ల చేయాలన్నారు. 9 తేదీ వరకు ప్రతి వార్డులో అధికారులు స్పెషల్ డ్రైవ్లా తీసుకొని మొక్కలు నాటాలని అన్నారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు అందరు ఆరోగ్యంగా ఉంటారని, టెంపుల్ సిటీ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. వేములవాడ పట్టన అభివృద్ధిలో ఎక్కడ రాజీపడేదిలేదని, రానున్న రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసామని, రాజన్న అభివృద్ధికి కట్టబడి ఉన్నామన్నారు. ఇప్పటికే బడ్జెట్లో 50 కోట్లు కేటాయించడం జరిగిందని, సుదూరం నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా నేటి నుంచి బ్రేక్ దర్శనం అమలు చేయబోతున్నామన్నారు.శ్రీపాద ప్రజాజెక్టు కు 320 కోట్లు నిధులు మంజూరు చేసామని తెలిపారు. రాజకీయలకు అతీతంగా మన ప్రాంతంను అభివృద్ధి చేసుకుందామని వాఖ్యానించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ఆర్టీసీ డ్రైవర్లు శ్రద్ధ చూపాలి

**- సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్టీసీ డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం జీరో యాక్సిడె ంట్లను సాధించే దిశగా సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు జరిగిన అవగా హన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయంలో రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని సూచించారు. జంక్షన్ల, స్పీడ్ బ్రేకర్లు, క్రాసింగ్ ల వద్ద బస్సులను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టవద్దని సూచించారు. వందలాది మంది ప్రాణాలు డ్రైవర్ల చేతిలో ఉంటాయి కాబట్టి,ఆర్టీసీ డ్రైవర్ల విధి నిర్వహణలో అలసత్వం ఉండకూడదని అన్నారు.డిపో మేనేజర్ ఎ ప్రకాష్ రావు మాట్లాడుతూ డ్రైవర్లకు బస్సు నడుపుతున్నప్పుడు, బస్టాండ్లలో వాహనము వెనుకకు తీసేటప్పుడు కండక్టర్లు కూడా వారికి సహాయ పడాలని అన్నారు. ఆర్టీసీ సంస్థలో జీరో యాక్సిడెంట్ల లక్ష్యాన్ని సాధించేందుకు సిబ్బంది అంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ నక్క శ్రీనివాస్,హెడ్ గార్డ్ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రాజమౌళి, రామకృష్ణ,సేఫ్టీ వార్డెన్ రామ్ రెడ్డి నాయక్, ఎస్ డి ఐలు సదానందం,మల్లేష్, శేఖర్,ప్రవీణ్ లతోపాటు 28మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి నిరుపేదలకు అండ

**సూర్య, ఇల్లంతకుంట.**



సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరమని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం సి ఎం సహాయ నిధి నుండీ మంజూరు చేయగా చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూం పెల్లి రాఘవరెడ్డి, నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, కేశవేణి రాజేశం,మహేందర్ రెడ్డి, లబ్దిదారులు, తదితరులున్నారు.

# ప్రజావాణికి 112 దరఖాస్తులు

## -స్వీకరించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 112 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 69, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 16, ఉపాధి కల్పన శాఖకు 8, డీపీఓ కార్యాలయానికి 4, డీసీసీడీఓ కు 3, డీఎంహెచ్ఓ కార్యాలయానికి 2, కోనరావుపేట, ఎలారెడ్డిపేట, బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయాలకు, వేములవాడ మున్సిపల్ కార్యాలయం, అటవీ శాఖ, వ్యవసాయ శాఖ, ఎల్డీఎం, ఎస్డిసీ, డీబీసీడీఓ, వైద్య శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డబ్బా పాలు వద్దు తల్లిపాలు శ్రేయస్కరం

**సూర్య తంగళ్లపల్లి**



ఓబులాపూర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు ముర్రుపాలపై తల్లిపాల వారోత్సవాలు భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ డబ్బా పాలు వద్దు, తల్లిపాలు పసిపిల్లల ఎదుగుదలకు శ్రేయస్కరమని మాతృమూర్తులకు సూచించారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తల్లిపాల ప్రాముఖ్యతను, ముర్రుపాలు ప్రాముఖ్యతను గర్భిణీలకు,తల్లులకు క్షుణ్ణంగా వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి,ఏఎన్ఎం జి.లావణ్య,ఆశ కార్యకర్త కే.లావణ్య,ఆయమ్మ గౌరవ్వ పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిరిసిల్ల పట్టణంలో చోటు చేసుకుంది. సిరిసిల్ల పట్టణం గీతా నగర్లో నివాసం ఉంటున్న కొండ లక్ష్మీరాజ్యం (39) అనే వ్యక్తి సోమవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గత కొంతకాలంగా సిరిసిల్ల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో టిఫిన్ సెంటర్ తో పాటు పానీపూరి బండి నిర్వహిస్తున్నారు. వ్యాపారం సరిగా సాగకపోవడంతో జీవితం పై విరక్తి చెంది తన షాపులోనే సోమవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య కొండ వైశాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# స్వచ్ఛదనం-పచ్చదనంపై విద్యార్థుల ర్యాలీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పచ్చదనం- పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వాడకం వలన నష్టాలు మొదలగు అంశాలపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.గణేష్ విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం చెట్ల వల్ల ఉపయోగాలు, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మొదలగు అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసాల హరి ప్రసాద్, జగన్, నందిని, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఉపకారణాల సరఫరకు గుర్తింపు శిబిరాలు

**- జెడ్పి సీఈఓ ఉమ రాణి**

**సూర్య బోయినపల్లి**



అర్హులైన దివ్యాంగులకు ఉచిత ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కోసం బోయినపల్లి మండలంలోని రైతు వేదిక వద్ద సోమవారం గుర్తింపు శిబిరం ఏర్పాటు చేశారు .ఈ శిబిరాల్లో గుర్తించిన వారికి అవసరమైన పరికరాలను అందించబడునని తెలిపారు. శిబిరంలో కొత్తగా 25 మంది పేర్లు నమోదు చేసుకోగా , పాతవారు 25 మంది పేర్లు ఇదివరకే నమోదు చేసుకున్నట్టు మొత్తం 50 పేర్లు నమోదు అయినట్టు తెలిపారు. నమోదు చేసుకున్న అర్హులకు అవసరమైన ఉపకారణాలు అందిస్తామన్నారు. జెడ్పి సీఈవో ఉమారాణి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తుందని దివ్యంగులకు 100% సబ్సిడీతో ఉచిత ఉపకరణాలు అందిస్తున్నారని తమ పనులు తాము చేసుకోవడానికి ఉపకరణాలు దోహదం చేస్తాయని అన్నారు. అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పి సీఈవో ఉమ రాణి, ఎంపీడీవో జయశీల, తహసిల్దార్ పుష్పలత ,సిడిపిఓ లు సౌందర్య ,సబిత ,ఏ సి డి పి ఓ సుచరిత ,సూపర్వైజర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్,డాక్టర్ సురసుర రాధాకృష్ణ ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురసుర రాధాకృష్ణ, జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హామీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్బర్, హ్యూమన్ రైట్స్ సభ్యులు ఎండి.షాహేదాబేగం,దాసరి వెంకటేశం,జిల్లా నవీన్,కోడం మైసయ్య,కైరం కొండ బాలకృష్ణ,జక్కుల అన్వేష్ పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం

**సూర్య తంగళ్లపల్లి**



గోపాల్ రావు పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ఆశా కార్యకర్తలు, నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# యాదాద్రి, తిరుమల తరహాలో రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ:**
దక్షిణ కాశీగా పేరుగాంచిన పేద ప్రజల కోరికలు తీర్చే రాజన్న దేవాలయంలో నేడు బ్రేక్ దర్శనం ప్రారంభించకపోవడం శుభపరిణామం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం బ్రేక్ దర్శనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదయ శాఖ వారి ఆధ్వర్యంలో భక్తులుకు శీఘ్ర దర్శనాన్ని ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థాన తరహాలో వేములవాడ రాజనాలయంలో కూడా శీఘ్రదర్శనాన్ని లభించేలా బ్రేక్ దర్శనం ఏర్పాటు చేసుకున్నాం అని, సదూరం నుంచి వచ్చే రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాజన్న ఆలయంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిరోజు ఉదయం 10:15 నుంచి 11:15 వరకు సాయంత్రం నాలుగు 4:00 నుంచి 5:00 నిమిషాల వరకు బ్రేక్ దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి 300 రూపాయల టికెట్ కేటాయించడం జరిగిందని, కోడే టికెట్తో 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఆ పరమేశ్వరునికి కోడేని కట్టడం వేములవాడ రాజన్న ఆలయ ప్రసిద్ధిగాంచిందన్నారు. బ్రేక్ దర్శనం పట్ల చతిస్గఢ్ మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు చాలా



ఆనంద వ్యక్తం చేశారన్నారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పారిశుధ్య నిర్వహణ మంచినీటి వసతి వంటి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, శ్రావణమాసం మొదటిరోజు దర్శనం ప్రారంభించుకోవడం చాలా శుభ పరిణామం అన్నారు. రాజన్న ఆలయానికి గత పాలకులు 100 కోట్లు ఇస్తాం అని మోసం చేసారని, వాళ్లు రంగురంగుల బ్రోచర్లలో అభివృద్ధి చేశారు తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదన్నారు. ప్రభుత్వ ఏర్పడిన మొదటి మూడు నెలల్లోనే విటీడీఏ సమావేశం ఏర్పాటు చేసి మళ్లీ పోయిన 20 కోట్ల నిధులను వెనక్కి తీసుకొచ్చామని, బడ్జెట్లో ఎవరు ఊహించని విధంగా రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో ఆలయాన్ని అభివృద్ధి పరుస్తూ భక్తులకు ఒక చక్కటి ఆహారకరమైన వాతావరణం ఏర్పడేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నాకు బాగా గుర్తు గత ప్రభుత్వం 18 జూన్ 2015 లో నా లగ్గం ఇక్కడే ఆయుయింది అని కేసీఆర్ 100 కోట్లు ఇస్తామని మోసం చేశరని, ప్రతి బడ్జెట్లో రాజన్న ఆలయానికి నిధులు కేటాయిస్తారని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూశామన్నారు. మేము ఎక్కడ కూడా బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని చెప్పలేదని, కానీ ఈ బడ్జెట్లో 50 కోట్లు రాజన్న ఆలయానికి కేటాయించాం అది మాకు దేవాలయం పై ఉన్న చిత్తశుద్ధి అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రాజన్న ఆలయానికి నిధులు కేటాయించకపోగా దేవాలయం నుండి ఆరు కోట్ల నిధులను ఇతర దేవాలయాలకు మళ్లించారన్నారు. రానున్న రోజుల్లో వేములవాడ ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని, రాబోవు రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే దేవాదాయ శాఖ అధికారులు రాజన్న ఆలయానికి రావడం జరుగుతుంది అంచనాలకు అనుగుణంగా ఆలయ విస్తీర్ణం చేపడతామని, ఇటీవల శృంగేరి పీఠానికి వెళ్లిన సందర్భంలో వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి విస్తరణ పై వారికి తెలియజేయడం జరిగిందన్నారు. వారి సూచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ మంత్రివర్యుల సహకారంతో అభివృద్ధి చేస్తామని, ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ విస్తరణ చేపడతాం రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల చర్యలు చేపడతామన్నారు. ఆధ్యాత్మిక చింతన ఉలిక్కిపడేలా ఆలయాన్ని అభివృద్ధి చేపడతామని తెలిపారు.



# ధర్మపురి క్షేత్రంలో శ్రావణమాస సందడి

**సూర్య ధర్మపురి:**
శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ధర్మపురి క్షేత్రంలో భక్తులతో సందడి నెలకొంది. శ్రావణ మొదటి సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు ముందుగా పవిత్రమైన గోదావరిలో స్నానం ఆచరించిన అనంతరం శ్రీ యోగానంద నరసింహుని దర్శించుకున్న వారు అనుబంధ దేవాలయములైన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి, ఆలయములను దర్శించుకున్నారు. భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.

**- రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న లక్ష్మణ్ కుమార్**



శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుభంద దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థాన వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ ఆశీర్వ దించగా దేవస్థాన ఈవో సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు జక్కు రవీందర్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సందీప్ ఝ

**సూర్య ముస్తాబాద్**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చధనం అనే కార్యక్రమాన్ని ప్రతి గ్రామం నుండి మొదలుకొని పట్టణం వరకు ప్రతి ఇల్లు పచ్చదనంగా వుండాలని జిల్లా కలెక్టర్ స్వచ్ఛదనం పచ్చధనం అనే కార్యక్రమాన్ని సిరిసిల్ల నియోజక వర్గ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ముస్తాబాద్ నూతన బస్టాండ్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి స్వచ్ఛధనం పచ్చధనం అనే కార్యక్రమాన్ని మేజర్ గ్రామపంచాయతీ లో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం ఆగస్టు 5నుండి 9వరకు స్వచ్ఛధనం పచ్చధనం అనే కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు.వారములో రెండు రోజులు డ్రై డే గా పాటించాలని, ఇంట్లోని పాత టైర్లు కొబ్బరి చిప్పలు ప్లాస్టిక్ వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని,ఇల్లు పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలనీ సూచించారు.స్వచ్ఛధనం పచ్చదనం అనే కార్యక్రమము ద్వారా మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుతామో అదే విధంగా మన గ్రామాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ కలెక్టర్ తెలిపారు.డెంగ్యూ వ్యాధి నియంత్రణలో జిల్లా పనితీరు మెరుగ్గా వుందని భవిష్యత్తులో ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.విద్యుత్ లైన్లు,త్రాగునీటి సరఫరా పైప్ లైన్లకు దూరంగా అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు నాటాలని కలెక్టర్ అన్నారు.ముస్తాబాద్ తహశీల్దార్ కార్యాలయ తరలింపు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ముస్తాబాద్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అన్నారు. స్వచ్ఛధనం పచ్చధనం అనే కార్యక్రమాన్ని ప్రతి రోజు నిర్వహించి రాష్ట్రములోనే మన జిల్లా ప్రథమ స్థానములో ఉండే విధంగా కృషి చేయాలని,ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం తగ్గడం వలన చెట్లు లేకపోవడం వల్ల ప్రతి గ్రామం లో కోతుల సమస్య వుందని అన్నారు.సిరిసిల్ల ప్రాంతములో వర్ష భావ పరిస్థితుల వలన నేటికీ సమస్య వుండేదని,గతములో దీన్ని నియంత్రించేందుకు నిజామ్ ప్రభుత్వం అప్పర్ మనేర్ ప్రాజెక్టు నిర్మించిందని,అన్నారు.తహశీల్దార్ కార్యాలయనికి సంబంధించి నిర్మాణాన్ని పరిశీలించారు. ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించి స్కూల్ ఆవరణలో నీరు నిలువకుండ కచ్చా కాలువ నిర్మించాలని,ఆవరణ శుభ్రం చేసి మొక్కలు నాటాలని డీఆర్డీవో శేషాద్రికి కలెక్టర్ చెప్పారు.మెనూ ప్రకారం ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించాలని కోరారు.






## స్వశక్తి రుణాలతో మహిళలు

# ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పెద్దపెల్లి కలెక్టర్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మహిళలకు ఆదాయ వనరుల కల్పన దిశగా ప్రభుత్వం రూపొందించిన పలు ప్రణాళికలను వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభువు అయిదు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు దాదాపు లక్ష కోట్ల రూపాయల రుణాలు అందజేసి ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలని ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు. ప్రస్తుతం అందించే రుణాలను చిన్నచిన్న వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు వినియోగించుకోవాలని తెలియజేశారు. మహిళా సంఘాలకు వివిధ వ్యాపారాల స్థాపన గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 500 పాడి పశువుల యూనిట్ల 4 కోట్ల 50 లక్షలతో పంపిణీ ప్రణాళికలు సిద్ధం చేశామని, కరీంనగర్ మిల్క్ డైరీ యూనిట్ తో వీరిని సమన్వయం చేస్తామని, ఆసక్తి అర్హత కలిగిన మహిళా సంఘాల ద్వారా వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలో 5653 మైక్రో ఎంటర్ప్రైజెస్ ను కూడా 64 కోట్ల 38 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నామని, ప్రస్తుతం ఉన్న వ్యాపార యూనిట్ల విస్తరణ, నూతన వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాల ద్వారా మన జిల్లాలో 29 యూనిట్ లు ఏర్పాటు చేసి స్కూల్ ఏకరూప దుస్తులు కుట్టించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 120 ఆహార శుద్ధి కేంద్రాల, 1 మిల్క్ పార్లర్, 4 అమ్మ క్యాంటీన్లు, 1 ఈవెంట్ మేనేజ్మెంట్ , 1 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, 13 పౌల్ట్రీ మథర్ యూనిట్ల, 650 బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, 1 మొబైల్ ఫిష్ రిటైల్ యూనిట్ ఏర్పాటు లక్ష్యంగా పని చేస్తున్నామని, ఆసక్తి అర్హత కలిగిన మహిళ సంఘాలచే వీటిని ఏర్పాటు చేయించి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు.మహిళా సంఘాల ద్వారా మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మన బు జిల్లాలో 27 నూతన మీ సేవా కేంద్రాలను మహిళలచే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - చైర్ పర్సన్ గందె రాధిక

**సూర్య, హుజురాబాద్**

పర్యావరణ పరిరక్షణ వల్ల వాతావరణం సమతుల్యత బాగుంటుందని, దానిని పరిరక్షించే బాధ్యత పౌరులుగా మనందరిపై ఉంటుందని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమం లో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు వార్డుల్లో ర్యాలీలు నిర్వహించి మొక్కల పెంపకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని, మన పరిసరాల్లో ఖాళీగా ఉన్న డ్రమ్ములు, టైర్లు, ఇతర వస్తువులలో నీరు ఉండకుండా చూసుకోవాలని, నీరు నిలువ



ఉండడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, దీని వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు వస్తాయని ఆమె అన్నారు. ప్రజలు తమ ఇండ్ల వద్ద ఉన్న ఖాళీ స్థలాలలో పూల మొక్కలను, ఇతర మొక్కలను నాటుకొని సంరక్షించాలని అన్నారు. అదే విధముగా పట్టణములోని వివిధ ప్రాంతాలలో నీరు నిల్వ ఉన్న చోట దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్, థీమోపాస్ కెమికల్ ద్రావనమును పిచికారీ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కల్లేపల్లి రమాదేవి, కమిషనర్ సల్వాది సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ కొలిపాక శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కందుల ఆదిరెడ్డి, ఇంచార్జీ మున్సిపల్ ఇంజనీర్ జి. సాంబరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి బషీర్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్విని గాంధీ, ఇంచార్జీ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎండి. రషీద్, సాయి, వినయ్, సానిటరీ జవాన్లు ప్రతాపరాజు, రమేష్, అనిల్, హెచ్ఎం శోభారాణి, తిరుమల, ఉపాధ్యాయులు సంజీవయ్య, సొల్లు సారయ్య, స్వామి రావు, సమ్మయ్య, రాములు, కె.శోభారాణి, విష్ణు, గంగిశెట్టి రాజు, మెప్మా ఆర్పి లు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## దాతృత్వం చాటిన యుప్ టివి అధినేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రానికి చెందిన కోరే రంజిత్ తల్లి కళావతి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ యుప్ టీవీ అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి వారి అనుచరులచే కళావతి కుటుంబ సభ్యులకు రూ. 5,000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, నీల ఎల్లయ్య, అమృత ప్రభాకర్, కోరే కొమురయ్య, రాజా కొమురయ్య, నీల రమేష్, సమ్మిడ్ల చిట్టి, తాళ్లపల్లి కుమారస్వామి, నీల సుదర్శన్, ఓదెలు, రంజిత్, కంకల రమేష్, రాజయ్య, దాసారపు లోకేష్, వంశీకృష్ణ, సంతోష్, తోట్ల రాకేష్, కోరే రాకేష్, గడ్డం శంకర్, బొంగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మొక్కల పెంపకం పై అవగాహన ఉండాలి

**- ఆర్డీవో రమేష్ బాబు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



విద్యార్థులకు మొక్కల పెంపకం, వాటి సంరక్షణ ప్రాముఖ్యత పై అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ ఆర్డీవో, మండల పరిషత్ ఇంచార్జ్ రమేష్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాలలో మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎంపీఓ సతీష్ కుమార్, మాజీ జెడ్పిటిసి బక్కా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెల్లి రాజయ్య, హెచ్ఎం మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసిన మైనారిటీ నాయకులు

**సూర్య, కరీంనగర్ టౌన్**



కేఎల్ శర్మ అమేథీ ఎంపీని ఏఐసీసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మైనారిటీ నాయకులు కలవడం జరిగింది. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర లోని అమేథీ పార్లమెంట్ లో చిత్తుగా ఓడించిన కేఎల్ శర్మని శాలువాతో అభినందించడం జరిగింది. ఎంపీని కలిసిన వారిలో మహమ్మద్ తాజుద్దీన్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం చైర్మన్, %ాఖ% అక్బర్ అలీ పెద్దపల్లి చైర్మన్, సిరాజుద్దీన్ మన్సూర్ చైర్మన్, జెగ్త్యాల్ షైఫుల్లా ,ఖలీద్ ,%వీణ% సిరాజ్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ప్రజావాణి

**సూర్య కరీంనగర్ టౌన్**

టీజీ ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం రోజున విద్యుత్ ప్రజావాణి నిర్వహించడం జరిగింది. ఈ విద్యుత్ ప్రజావాణి కి వినియోగదారుల నుండి వచ్చిన 8 ఫిర్యాదులను తీసుకొని వాటిని సంబంధిత సెక్షన్లకు కార్యాలయాలకు పంపించి తక్షణమే పరిష్కారం చేస్తామని అన్నారు. 05 దరఖాస్తులు సర్కిల్ ఆఫీస్కు వచ్చినయి, 03 టౌన్ డివిజన్ కు, వచ్చినాయి . ఈ కార్యక్రమంలో DE T P.Vijender Reddy, ADE స్వప్న, ఎస్సే ఓ ఏ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా నగర్ లో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలో, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించాలని ఆదేశించాగా సోమవారం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలో మొదటి రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మార్కెట్ ఏరియాలో విద్యార్థుల స్లొగన్స్ తో ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సురేందర్, కార్యదర్శి బి శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పిఈటి, అంగన్వాడీ టీచర్లు, కారోబార్ జవహర్, ఆశ వర్కర్లు, ఈజీఎస్ వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ కు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చీఫ్ సిటీ ప్లానర్ కె. శ్రీనివాస్ కి కోహెడ పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు మాట్లాడుతూ.. నా ఆత్మీయ చిన్ననాటి మిత్రుడు కె. శ్రీనివాస్ జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ గా నియామకం కావడం ఎంతో ఆనందంగా ఉందని, వారు ఈ పదవికి వన్నె తెస్తారని భావిస్తున్నానని, భవిష్యత్తులో వారు ఇంకా ఎంతో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నట్లు దేవేందర్ రావు పేర్కొన్నారు.

## మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యం

**- అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



మొక్కలు సమస్త ప్రపంచంపై ప్రభావం చూపుతాయని, మొక్కలతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉంటుందని అల్ఫోర్స్ గ్రూప్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఇందిర వనప్రభ కార్యక్రమంలో భాగంగా ఆయన పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇటీవల జరిగిన పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొక్కలను ఆందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్యార్థులు తమ ఇంటి ఆవరణలో, ఇంటి ముందు మొక్కలు నాటాలని సూచించారు. సకాలంలో వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో దోహదం చేస్తాయని, స్వచ్ఛమైన గాలి మానవాళికి అందించేందుకు తోడ్పడుతాయన్నారు. మొక్కలు నాటడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థ లో అదనపు కమీషనర్ బాధ్యతలు చేపట్టిన సువార్త.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ అడిషనల్ కమీషనర్ గా సువార్త బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రోజు నగరపాలక సంస్థ లో తన జాయినింగ్ రిపోర్ట్ ను అందించి బాధ్యతలు చేపట్టారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ లో పని చేసిన సువార్త కరీంనగర్ నగరపాలక సంస్థ కు బదిలీ పై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతనంగా అసిస్టెంట్ కమీషనర్ గా భాధ్యలు తీస్కున్న అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్ తో పాటు పలు సెక్షన్ హెడ్స్, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇంజనీరింగ్, చౌన్ ప్లానింగ్, సానిటేషన్, ఎస్టాబ్లిష్ మెంట్, బర్గ్%ఉ%డెత్, అకౌంట్స్, మెప్మా సెక్షన్ల అధికారులు, సిబ్బంది తో సమావేశమయ్యారు. సెక్షన్ల వారిగా అధికారులను, సిబ్బంది ని పరిచయం చేస్కోని... వారి విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సువార్త మాట్లాడుతూ... సెక్షన్ల వారిగా విధులపరంగా సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని... ప్రతి ఉద్యోగి సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణుమాధవ్, ఆర్వోలు, ఆంజనేయులు, గణేష్ రెడ్డి, డీఈ ఓం ప్రకాష్, టీపిబివో వేణు, ఏఈలు, టీపిఎస్ లు, ఆర్ ఐలు, సూపరింటెండెంట్ లు, సెక్షన్ క్లర్కు లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెప్మా సీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి... నివారణ పై విద్యార్థులకు అవగాహన

**సూర్య, వీణవంక**



వీణవంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు జిల్లా మానసిక ఆరోగ్య విభాగంలో పనిచేస్తున్న సైకాలజిస్ట్ రమణాకర్ రెడ్డి మానసిక ఒత్తిడి... నివారణ అంశంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా విద్యను అభ్యసించాలని, రాబోవు పరీక్షలలో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. సైకాలజిస్టు రమణాకర్ రెడ్డి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి వల్ల కలిగే నష్టాలు వాటి నివారణపై వివరిస్తూ.... సిగరేట్, పొగాకు ఉత్పత్తులు వినియోగించడం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తుందని, వాటి ద్వారా మానసిక రుగ్మతలు భారీన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రతి రోజు యోగా, వ్యాయామం చేయాలని సూచించారు. ఏదైనా మానసిక రుగ్మతతో బాధపడేవారు జిల్లా ఆరోగ్య కేంద్రంలోని 117 రూమ్ నందు సైకియాట్రిస్టు, సైకాలజిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రామ్ మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితునికి సెల్ ఫోన్ అందజేత

**సూర్య, హుజురాబాద్**



పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కొన్ని గంటల్లోనే వెతికి పెట్టి బాధితునికి అప్పజెప్పి హుజురాబాద్ పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో అనుప్ రాజు అనే వ్యక్తి అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర తన ఫోన్ అంతటా వెతికిన దొరకకపోవడంతో పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశాడు. వెంటనే సీఐ జి. తిరుమల్ బాధితుని వద్ద నుండి ఫిర్యాదు తీసుకొని ఆయన చెప్పిన వివరాల ప్రకారం క్రైమ్ పార్టీ పోలీసులను పట్టణంలో పలుచోట్ల వెతికించగా ఫోన్ లభించింది. వెంటనే అతడికి సీఐ తిరుమల్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజేశ్వర రావు ఉన్నారు. కొద్ది గంటల్లోనే పోగొట్టుకున్న సెల్ ఫోను దొరికే విధంగా ప్రయత్నం చేసినందుకు సిఐ కి అనుప్ రాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మామిడిపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య కోనరావుపేట**

వేములవాడ అనుబంధ దేవాలయమైన కోనరావుపేట మండలం మామిడిపల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి రోజు సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారి అష్టోత్తర శతనావళి, శ్రీ శ్రీ చక్ర సహిత అమ్మవారి అష్టోత్తర శతనావళి, శ్రీ సరస్వతీ దేవి అమ్మవారి అష్టోత్తర శతనామావళి , ధ్వజస్తంభ భక్తజనుల ఆహ్వాన ఆరాధన శ్రావణ మాసం సందర్భంగా ఆలయ అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరునహరి కృష్ణస్వామి, లక్ష్మణస్వామి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, అటెండర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - నగర అభివృద్ధిలో త్వరలో గణనీయమైన మార్పు -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు రూ.45 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సోమవారం సాయంత్రం ఇక్కడి ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ లో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఆవిష్కరించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మాత్రమే కాకుండా టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 కోట్ల పనులకు కూడా టెండర్ ప్రక్రియ పూర్తయిందని, అతి త్వరలో రామగుండం నగర అభివృద్ధిలో గణనీయమైన మార్పు చోటుచేసుకోబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన వెంటనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో అభివృద్ధి పనులకు కొంత ఆలస్యం అయినప్పటికీ ప్రస్తుతం అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. స్థానిక కార్పొరేటర్ల సహకారంతో డివిజన్ లోని చిన్న చిన్న పనులపై కూడా దృష్టి సారించి వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నగరాభివృద్ధిలో భాగంగా చేపడుతున్న పనుల్లో భాగస్వాములై సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. పరిశ్రమలు కొలువై ఉన్న రామగుండం నగరంలో కాలుష్యం పెరగకుండా ప్రతి ఒక్కరూ భాధ్యతతో ప్రతి ఇంట్లో మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కొలిపాక సుజాత, మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, ధాతు శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిఈ జమీల్, హన్మంతునాయక్, ఎఇ లు చంద్రమౌళి, మీర్, ఆసిఫ్ పాషా, మడిపెల్లి మల్లేష్, తూం పద్మ తదితరులు పాల్గొన్నారు.



## కరాటే విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
జాతీయ కరాటే పోటీలలో విజయం సాధించిన పెద్దపల్లి జిల్లా కరాటే విద్యార్థులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం అభినందించారు. కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన జాతీయ కరాటే పోటీలలో పెద్దపల్లిలోని స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు కటావి విభాగంలో యశ్వంత్ మొదటి బహుమతి, అభిరామ్ అగ్రీవ్, అద్విక్ ద్వితీయ బహుమతులు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ అభినందించారు ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ లక్ష్మీనరసయ్య విద్యార్థులు పాల్గొన్నారు

## నకిలీ ఫోన్ పే తో నయా మోసం

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని ఆన్లైన్ సేవా కేంద్రంలో ఫేక్ ఫోన్ పే తో మోసం చేసి డబ్బులు తీసుకొన్న సంఘటన సోమవారం సంచలనం సృష్టించింది. కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లి గ్రామానికి చెందిన రాజకుమార్ అనే యువకుడు పట్టణంలోని ఆన్లైన్ కేంద్రంలో ఫేక్ ఫోన్ పే ట్రాన్సాక్షన్ చేయగా అనుమానం వచ్చిన నిర్వహకుడు పట్టుకొని పోలీసులకు అప్పాజెప్పాడు. నిన్న అదే ఆన్లైన్ సెంటర్ లో ట్రాన్సాక్షన్ చేసి డబ్బులు తీసుకున్నాడు. నిందితున్ని అదపులోకి తీసుకొని మంథని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ లో మంథని జె కె ఏ షోటో ఖాన్ కరాటే విద్యార్థుల ప్రతిభ

**సూర్య మంథని**
ఆదివారం కరీంనగర్ రాజశ్రీ కన్వెన్షన్ హాల్ లో నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ లో మంథని జె కె ఏ షోటోఖాన్ కరాటే ఇనిస్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులు పాల్గొని అత్యధిక ప్రతిభని కనబరచి మెడల్స్ సాధించారు. వీరిలో హాసిని 15 సంవత్సరాల కుమితే విభాగంలో గ్రాండ్ ఛాంపియన్ షిప్ ట్రోపి కి పోటీ పడి రన్నర్ అప్ గా ట్రోపి తీసుకోవటం జరిగింది. బ్లాక్ బెల్ట్ కటా, కుమితే విభాగంలో బేర ఆదిత్య తేజ, బొడ్డేల్లా ఇంద్రాణి గోల్డ్ మెడల్స్ సాధించటం జరిగింది. ఆల్ కలర్ బెల్ట్ కుమితే, కటా మెడల్స్ విభాగంలో విద్యార్థులు. రాగుల సహస్ర ,,( కటా, కుమితే విభాగంలో,) , హాసిని, రాఘవ, అన్షు, సేపూరి మణిదీప్, శ్రావ్య, రోహిత్, కుంట సాయి ప్రణవి, భవ్య శ్రీ, అనుపమ. సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు వడ్లకొండ శ్రీనిత, లక్ష్మణ్, బహుత్ ఉన్నతి, రాతిపల్లి హన్విత, శివాకశి, స్వరమై,బ్రాంజ్ మెడల్ అక్షయ గెలుపొందిన విద్యార్థులను జె కే ఏ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య గారు, పెద్దపల్లి జిల్లా ఏస్. జి. ఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ గారు,పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుని మృతి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మృతి చెందాడు. ముత్తారం మండల కేంద్రానికి చెందిన బాలసాని మొగిలి గౌడ్ 60, గత పది రోజుల నుండి విష జ్వరంతో బాధపడుతున్నాడు. కరీంనగర్ లో ఓ ప్రైవేట్ హాస్పటల్లో వైద్యం చేయించారు. ప్లేట్లెట్స్ తగ్గడంతో పాటు, జాండీస్ ఎక్కువ కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అక్కడి నుండి నిమ్స్ హాస్పిటల్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య సరోజన, ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డుకు మరమ్మత్తు

**సూర్య సెంటినరీ కాలనీ**



తమ సొంత ఖర్చులతో రోడ్డుకు కంకర చిప్స్ పోసి మరమ్మతులను రేండ్ల కుమారస్వామి శారదలు సోమవారం చేయించారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ఒకటవ వార్డు పరిధిలో ఉన్నటువంటి ఎస్సీ వాడలో నివాసముంటున్న దివ్యాంగుడైన కడారి లింగయ్య తమ వాడలో ఉన్న రోడ్డు అద్వానపరిస్థితిని (వాన చినుకు పడితే నడవరాకుండా ఉండడం, చాలాసార్లు క్రింద పడటం జరిగింది.) ఇట్టి విషయాన్ని రేండ్ల శారద కుమారస్వామి గారికి చెప్పిన వెంటనే ఆ వాడను సందర్శించి అక్కడున్న పరిస్థితిని అర్థం చేసుకొని హుటాహుటిన తాత్కాలిక మరమ్మత్తు కోసం చిప్స్ ని పోయించడం జరిగింది. విషయం తెలుసుకున్న పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఏ సమస్యనైనా పరిష్కరించడంలో ముందుంటున్నాడని అభినందించారు. దీనితో పాటుగా అక్కడ ఒక వీధి దీపాన్ని కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని వారితో చెప్పడం జరిగింది.

## ఉచిత కుట్టు మిషన్ కేంద్రానికి కత్తెరలు అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో అంబేద్కర్ నగర్ లో ఉచిత కుట్టుమిషన్ మూడవ బ్యాచ్ రేండ్ల వెంకటయ్య స్మారకార్థం రేండ్ల శారద కుమార్ స్వామి దంపతుల ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ కల్పించి అనంతరం వారికి కత్తెరలను అందజేశారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగు వేయాలని అభిప్రాయపడ్డారు. మరిన్ని కోర్సులను ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉన్నానని. ప్రతి ఒక్క మహిళ ఆదాయం సమకూర్చుకునే విధంగా తన వంతుగా కృషి చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. మహిళలు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేండ్ల మధుసూదన్, రౌతు శివ పటేల్, కొప్పుల రాజమొగిలి, బూస జగన్, బొద్దుల రవీందర్, సైండ్ల నారాయణా, బూడిద సంపత్ పాల్గొన్నారు.

## కార్యదర్శి కి సన్మానం....

**సూర్య-పెద్దపల్లి రూరల్**
మండలంలోని సబ్బితం నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన గ్రామ కార్యదర్శి ఎండీ అబ్దుల్ పాష ని మహిళా సంఘాల సబ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల వివోఎ లు అనిత -రేవతి , వివో అధ్యక్షులు వసంత - రాజమణి మరియు మహిళ సంఘల సభ్యులు అరుణా - లత సుజాత రజిత వరలక్ష్మీ తేజశ్రీ చిలకమ్మా అనిత స్వరూప సరోజన రాధ లక్ష్మీ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన దరఖాస్తులకు క్లియరెన్స్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పీ ఎం విశ్వకర్మ యోజన దరఖాస్తులకు సోమవారం క్లియరెన్స్ లభించింది. 37 మంది విశ్వబ్రాహ్మణులు, ఇతర కులాల వారు ఈ పథకంకు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి దీర్ఘకాలిక సెలవులో ఉండడంతో ఆన్లైన్ లో థంబ్ పడక క్లియరెన్స్ లభించలేదు. నూతనంగా విధులలో చేరిన కార్యదర్శి గంగుల సంతోష్ ఆన్లైన్ లో థంబ్ ఒకే కావడంతో దరఖాస్తులకు క్లియరెన్స్ లభించింది. గతంలో పలు పత్రికలలో విశ్వకర్మ కులస్తుల ఇబ్బందుల గురించి వార్తా కథనాలు ప్రచురించి,సమస్య పరిష్కరించిన అధికారులకు, పాత్రికేయులకు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కృతజ్ఞతలు తెలిపారు.

## కాల్వ శ్రీరాంపూర్ ఇన్చార్జి తాహసిల్దారుగా శంకర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల ఇన్చార్జి తాహసిల్దారుగా తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ పనిచేస్తున్న గర్రెపల్లి శంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దారుగా పనిచేస్తున్న ఎండి జహుద్దీన్ ఇటీవల ఏసీబీకి దొరకడంతో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న గర్రెపల్లి శంకర్ కు తాహసిల్దారుగా జిల్లా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు మధ్యవర్తులతో కాకుండా నేరుగా తనను కలిసి పనులు చేసుకోవాలని సూచించారు.

## గ్రామ కార్యదర్శికి ఘనంగా సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామ కార్యదర్శిగా పనిచేసి ఇటీవల సుల్తానాబాద్ మండలంలో ని మంచిరామి గ్రామపంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న కంకణాల రాజేష్ కుమార్ ను మాజీ సర్పంచ్ గోనె శ్యామ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించి మెమెంటు అందించారు. ఈ సందర్భంగా గోనె శ్యామ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తోడ్పడిన కార్యదర్శి రాజేష్ బదిలీ కావడం చాలా బాధాకరమన్నారు. అదేవిధంగా నూతన గ్రామ కార్యదర్శి మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాందేని మల్లేష్, మాజీ వార్డు సభ్యులు సముద్రాల రాజేశం, పోగుల రమేష్, గాదర్ల మొండయ్య, జీలుకర సరిత రమేష్, దోమ్మటి శంకరమ్మ, దేవేందర్, బొలమల్ల వరలక్ష్మి ఓదెలు, బొమ్మెళ్ల సుమలత సదయ్య, దోమ్మటి పద్మలత మల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బెజ్జాల సంపత్ గ్రామస్తులు అనుముల రాంప్రసాద్, అనుముల రమేష్, సిబ్బంది బెజ్జాల రాజయ్య, అంబటి రామస్వామి, బెజ్జాల సదయ్య, సంగని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి

### - మాజీ ఎంపీటీసీ మిట్టపల్లి వసంత వెంకటేష్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దబొంకూర్ దస్తగిరిపల్లి మధ్య రైల్వే అండర్ బ్రిడ్జి నం.26 పనులు పూర్తి చేయాలని రైల్వే అధికారులను మాజీ ఎంపీటీసీ మిట్టపల్లి వసంత వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ బ్రిడ్జి కింద నీళ్లు నిలువ వుండటం వల్ల ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది అందులో పడిపోతున్నారని అన్నారు. రైల్వే అధికారులు వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించాలని కోరారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ లు జే. అరుణశ్రీ ,శ్యాం ప్రసాద్ లాల్ ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాలు కల్పించడం ప్రభుత్వం భాధ్యత

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కల్పించడం ప్రభుత్వం భాధ్యత అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట చేస్తున్న జర్నలిస్ట్ ల దీక్షకు సోమవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర కీలకం, ప్రభుత్వం పారదర్శకత విధానంతో ముందుకు సాగేందుకు తోడ్పాటును అందించేది జర్నలిజం వ్యవస్థ అన్నారు.గతంలో ప్రింట్ మీడియకే పరిమితం అయిన సమాచార వ్యవస్థ ఎలక్ట్రానిక్ మీడియా రాకతో క్షణంలో వార్తలు ప్రజల ముంగిట ఉండే పరిస్థితి వచ్చిందన్నారు.జగిత్యాల పాత్రికేయుల ఇండ్ల స్థలాల కల్పన ప్రక్రియ నాన్చడం జరుగుతుందని, ఇందులో నా బాధ్యత ఎంత ఉందొ, మీ బాధ్యత అంతే ఉంది అన్నారు. నలభై ఏళ్లలో నాలుగు పార్టీలకు చెందిన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయి, నాకు ఇళ్ల స్థలాల కల్పన పై ఒక అభిప్రాయం ఉంది.ధరూర్ క్యాంప్ లో స్థలాల కేటాయింపునకు కొంత వెనక్కి వచ్చిన అన్నారు. భవిష్యత్ కు ఏకైక ఆధారం ధరూర్ క్యాంప్. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు.కొన్ని సమయాల్లో ప్రత్యామ్నాయం గా స్థలాలు సూచించిన. కొంత భేదభిప్రాయం ఉండడం వల్ల సమస్య మొదలైంది. ఈ విషయాన్నీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నివేదిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, టిపిసిసి కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్ పాల్గొన్నారు

# పచ్చదనం పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

## - మండల ప్రత్యేక అధికారి సంపత్ కుమార్

**సూర్య ,రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం స్వచ్ఛధనం పచ్చదనం లో భాగంగా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఓ సంపత్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం లోని ఇటిక్యాల, ఆలూరు అల్లిపూర్ తదితర గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మొదటి రోజు విద్యార్థులు అధికారులు గ్రామ నాయకులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి,అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం 75వ వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే వ్యాధులు ప్రబలకుండా అందరూ ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ ఖయ్యూం,స్థానిక నాయకులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ఐక్య సంఘం సభ్యులు,అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# లెజెండరీ అవార్డుకు ఎంపికైన జర్నలిస్ట్ సురేష్

**సూర్య రాయికల్**



ప్రముఖ సేవా సంస్థ అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు స్మారక దినాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో సేవలందించిన ప్రతిభ వంతులకు ఈనెల 10 తేదీన లెజెండరి అవార్డులు ప్రధానం చేయనున్నారు.ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన జర్నలిస్ట్ గంగాధరి సురేష్ ని కోడి రామకృష్ణ లెజెండరీ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థపాక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ తెలిపారు.ఈ నెల 10వ తేదీ న హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖులు,విశిష్ట అతిథుల చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకోనున్నారు.ఈ అవార్డు కి ఎంపిక అయినందుకు గాను జర్నలిస్టు యూనియన్, అధికారులు,ప్రజా ప్రతినిధులు సురేష్ ను అభినందించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ అవార్డుకి ఎంపిక చేసినందుకు ఫౌండర్ ప్రెసిడెంటు,అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్.సరోజనమ్మ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ కృషిచేసిన ప్రభుత్వ విప్‌కు సన్మానం

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ కుల సంక్షేమ సంఘం నాయకులు , మంతెన స్వామి ఆద్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన ధర్మపురి శాసన సభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ను మర్యాద పూర్వకంగా కలిసి లక్ష్మణ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మంతెన శంకర్, శ్రీనివాస్, భూమయ్య, కార్యదర్శులు, మంతెన రామయ్య, చందు, సంజీవ్, భూమేష్, రాజశేఖర్, సలహాదారులు మంతెన కౌశిక్ కుమార్, ప్రచార కార్యదర్శి, మంతెన అంజయ్య, సమన్వయ కమిటీ, మంతెన లచ్చయ్య,భూమయ్య, వెంకటయ్య, ఎల్లయ్య ,లచ్చయ్య పోశయ్య, హనుమయ్య,లక్ష్మయ్య ,నందయ్య, నగేష్ రాజలింగు, ఆర్గనైజర్ కమిటీ, మంతెన సాయికుమార్, పార్టీ నాయకులు గాజుల విజయ్, గేల్లు శ్రీనివాస్, సోమిశెట్టి రమేష్,గాజుల లక్ష్మణ్, మ్యాకల సంతోష్,సాయి ప్రణయ్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**సూర్య మల్లాపూర్**



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ మల్లాపూర్ మండల టీయుడబ్లుజె-ఐజెయు జర్నలిస్టులు తహసీల్దార్ వీర్ సింగ్ కి సోమవారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గుగ్గిల్ల రాజశేఖర్ మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచిన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సభావత్ మల్లేష్, నిమిషకవి రాజేష్, బద్దం శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి అశోక్, వాసం మధుకర్, బద్దం రాంచధర్ లు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్

**సూర్య -కోరుట్ల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం -పచ్చదనం కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని 13వ వార్డ్ కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు. సోమవారం జరిగిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో వారు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని మన ఇంటిని మనమే శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు ఇంటి పరిసరాలలో అశుభ్రమైన వస్తువులలో నీరు ఉన్న తొలగించి ఇంటి పరిసరాలలో చెత్తాచెదారం లేకుండా తొలగించి, ప్రతి ఒక్కరూ వారి ఇంటిని స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని, దోమల ద్వారా డెంగు, మలేరియా వంటి విషపూరితమైన జరాలు వస్తాయని అలాంటివి రాకుండా ఉండాలంటే మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ,స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ జగ్గల రమేష్ ,ఆర్ పి వనిత, అంగన్వాడీ టీచర్ హిమగిరి, ఆశా వర్కర్ అన్నపూర్ణ, నాయకులు మ్యాకల నర్సయ్య, అశోక్ ,వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానాలలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**సూర్య మల్యాల**



జగిత్యాల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మానాల గ్రామంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ పవిత్ర మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని తెలిపారు అప్పుడే పుట్టిన బిడ్డ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తల్లిపాలలో కే విటమిన్ పుష్కలంగా లభిస్తుందని అన్నారు అనంతరం పిల్లలకు అన్న ప్రాసన నిర్వహించారుఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు తల్లులు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీని కలిసిన నూతన ముస్లిం కమిటీ సదర్ బారి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసం ఇందిరా భవన్ లో సోమవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నూతనంగా కమిటీ సదర్ గా ఎన్నికైన భారి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నూతనంగా ముస్లిం కమిటీ సదర్ గా ఎన్నికయిన బారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# స్వచ్ఛ ధనం పచ్చ ధనం కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న "స్వచ్ఛదనం – పచ్చదనం" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు,వివిధ గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు, ఎండపల్లి మండల కేంద్రంలో తహశీల్దార్ రవికాంత్ గుల్లకోట ప్రత్యేక అధికారి , నాయబ్ తహశీల్దార్ అనిల్.పాల్గొని, ప్రతి పల్లె "స్వచ్ఛదనం పచ్చదనం" గా కనబడాలని ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. , గ్రామంలో 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఆయా వార్డుల వారీగా నిర్దేశిత కార్యక్రమాలను చేపట్టేలా స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను, స్థానిక నాయకులను, యువజన సంఘాలను భాగస్వాములు చేయాలని సూచించారు.పచ్చదనం, పరిశుభ్రత ఆవశ్యకత గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేల, గ్రామంలో ఉన్న అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, మండలం, గ్రామంలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ,తహశీల్దార్ రవికాంత్, నాయబ్ తహశీల్దార్ అనిల్ కుమార్ , రెవెన్యూ పరిశీలకులు అన్వేష్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆంగన్ వాడి టీచర్లు,మహిళా సంఘాల ప్రతినిధులు,ఆశా వర్కర్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు

# బడులకు ఉచిత విద్యుత్ ,సర్వీస్ పర్సన్ నియామకం పట్ల హర్షం

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై వేల ప్రభుత్వ, పంచాయతీరాజ్, గురుకుల పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధరి మహేష్,సర్వ సతీశ్ కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తున్నట్లు ప్రకటించడం కోసం 79 కోట్ల నిధులు కేటాయించడం పాఠశాలలకు ఉచిత విద్యుత్ తో పాటు జాబ్ క్యాలెండర్ లో వచ్చే ఫిబ్రవరి లో మరోసారి డిఎస్సి ని ప్రకటించడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య ధర్మపురి**



ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేసి వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో చింతామణి చెరువు కట్ట పైన నిర్వహించిన స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షకాలం వల్ల సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎక్కడైనా వైద్య పరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను అధికారులు పర్యవేక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్యమ్మ, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు సంగనబట్ల సంతోషి, వేముల నాగలక్ష్మి, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుడిగా లింగస్వామి గౌడ్

**సూర్య మల్లాపూర్**



సర్దార్ సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బండి లింగస్వామి గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, లు సోమవారం నియామక పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ..సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్ గౌడ్, మల్లాపూర్ గీతా పారిశ్రామిక శాఖ అధ్యక్షుడు ముద్దం శరత్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్ర ప్రకాష్ గౌడ్, శేఖర్, నవీన్, రాజు, వేణు రాకేష్ లు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తే సిరిసిల్ల ప్రజలు నమ్మేవారు

## - కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**



సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను ఈ ప్రాంత ప్రజలు నమ్మాలంటే ఆయన నేతన్నల సమస్యలపై ఆమరణ నిరాహార దీక్ష చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని నేతన్నలు 14 రోజులపాటు రిలే దీక్షలు చేపట్టినా కేటీఆర్ మద్దతు ప్రకటించలేదని ప్రశ్నించారు. సిరిసిల్ల ప్రాంత ప్రజల దయతో గెలిచిన కేటీఆర్, ఇక్కడ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మాత్రం విఫలమయ్యారని ఆరోపించారు.తెలంగాణ ఉద్యమం పేరుతో, ప్రజలకు న్యాయం చేస్తానని గెలిచిన కేటీఆర్ ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ హయాంలో సిరిసిల్లలో నేత కార్మికుల వలసలు ఆగలేదన్న కేకే,గత ప్రభుత్వంలో వలసలు ఎక్కువ అయ్యాయని వ్యాఖ్యానించారు.బతుకమ్మ చీరల ఆర్డర్ ఇచ్చి నేతన్నలను ఆదుకుంటావని అనుకుంటే, వారి జీవితాలను బజారు పాలు చేశాడని విమర్శించారు.సిరిసిల్లలో కాటన్, పాలిస్టర్, డైయింగ్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోవడానికి కేటీఆరే కారణమని ఆయన విమర్శించారు.పెద్దూరులోని స్పిన్నింగ్ మిల్ నడిపిస్తే 12 వందల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు ఉండేవని, కానీ స్పిన్నింగ్ మిల్లును రియల్ గా ఎస్టేట్ మార్చి బిఆర్ఎస్ నేతలు అమ్ముకున్నారని మహేందర్రెడ్డి దుయ్యబట్టారు.బంగారు తెలంగాణలో సిరిసిల్ల కార్మికుల బ్రతుకులు ఎందుకు బాగు చేయలేదని ఆయన కేటీఆర్ ను సూటిగా ప్రశ్నించారు. సిరిసిల్ల నేతన్నలను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నేతన్నలు ఎవరు అధైర్యపడవద్దని ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి కార్మికులకు భరోసానిచ్చారు. ఇప్పటికే బతుకమ్మ చీరెల బకాయిలు వంద కోట్ల రూపాయలు విడుదల చేసామన్నారు. మర మగ్గాలకు 10 హెచ్. పి. ల వరకు 50 శాతం విద్యుత్ సబ్సిడీ కొనసాగిస్తున్నామని ఆయన వెల్లడించారు.నేత కార్మికుల పై అపార నమ్మకం ఉందని, వారికి శాశ్వత పరిష్కారం కొరకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, మాజీ కౌన్సిలర్లు యేళ్లే లక్ష్మీనారాయణ, భీమారపు శ్రీనివాస్,పార్టీ నాయకులు గోనె ఎల్లప్ప, గుండ్లపల్లి గౌతం తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగస్వామ్యం కావాలి

**సూర్య, ఇల్లంతకుంట**



గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని గ్రామ ప్రత్యేకాధికారి మనోహర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని గాలిపల్లి గ్రామంలో పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ వర్షకాలంలో గ్రామంలో ఇంటిపరిసరాల చుట్టూ పరిశుభ్రత పాటించేలా చూస్తూ, పచ్చదనం లో మొక్కలు నాటి పరిరక్షణ బాధ్యత తీసుకునేలా కృషి చేయాలని కోరారు.

### గాలిపల్లి లో పకృతి వనం ఏమైంది?.

**గ్రామసభలో ప్రశ్నించిన గ్రామస్థులు.**

గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ప్రభుత్వం ప్రత్యేక గ్రామ సభ గ్రామ ప్రత్యేకాధికారి మనోహర్ రావు అధ్యక్షతన కోనసాగిన గ్రామసభలో గ్రామంలోని పకృతి వనం ఏమైందని,లక్షల రూ. ల ప్రజాధనాన్ని దుర్వినియోగం కావడంపై ప్రశ్నించారు. పకృతి వనంలో నాటిన చెట్లను నరికివేసి,కంచె కోసం నాటిన వైర్, ఇనుప పైపులు, తదితర సామాగ్రి ఏమైనట్లు,ఎందుకు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పర్యవేక్షణ చేయకపోవడం పై అంతర్యమేమిటోనని ప్రశ్నించారు.ప్రభుత్వ భూమిలో పకృతి వనం స్థలాన్ని ఏర్పాటు చేస్తే ఓ రైతు కబ్జా చేయడంపై ఎందుకని దృష్టి సారించలేకపోవడం పై అధికారుల పనితీరుకు ఇదే నిదర్శనమేనన్నారు. స్పందించిన గ్రామ ప్రత్యేకాధికారి మనోహర్ రావు మాట్లాడుతూ పకృతి వనం పై ఉన్నత స్థాయి అధికారుల దృష్టి కి తీసుకెళ్ళి,విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గంజాయి సేవించరని అనుమానంతో యువకులకు గంజాయి టెస్ట్

**సూర్య, చందురి**



గంజాయి సేవిస్తున్నారని అనుమానంతో పోలీసులు ముగ్గురి అనుమానితులను యూరిన్ టెస్ట్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గంజాయి వించారనే అనుమానంతో కొందరి యువకులను యూరిన్ టెస్ట్ చేశారు. గంజాయి సేవించిన వ్యక్తులను టెస్ట్ కిట్ల ద్వారా గుర్తించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని సూచించారు. గంజాయి సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మనోహర్, సమి, పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పక్కాగా నిర్వహించాలి

### - గ్రామాలన్నీ స్వచ్ఛదనంతో పచ్చగా ఉండాలి

### - స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో రాజేశ్వర్

**సూర్య, కోనరావుపేట**



మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇల్లు స్వచ్ఛదనంతో పచ్చగా ఉండాలని కోనరావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా కోనరావుపేట మండల కేంద్రంలో తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు తో,కలిసి బస్టాండ్ నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీలను,నిజామాబాద్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పరిశుభ్రతను పాటించాలని విద్యార్థులకు సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామా లన్నీ స్వచ్ఛదనంతో ఉండేలా ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, పంచాయితీ సెక్రటరీ సాయికృష్ణ, కవిత,అంగన్వాడీ టీచర్లు,నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల మాటలపై కాంగ్రెస్ నాయకుల ఫైర్

**సూర్య, వేములవాడ:**

ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాజన్న ఆలయ అభివృద్ధికి మొట్టమొదటిసారిగా రూ.50కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ లో రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ఆరోపిస్తూ ఇటీవల బీజేపీ నాయకులు తెలిపిన నిరసన కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధి, బడ్జెట్ విషయంలో బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలన్నీ అర్ధరహితంగా ఉన్నాయని, ఆలయ అభివృద్ధికి చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా రూ. 50 కోట్లు నిధులు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతోనే రాజన్న ఆలయంతో పాటు వేములవాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, బిజెపి నాయకులు ఈ విషయాన్ని గమనించి, వారు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్ ఇప్పపుల అజయ్ నాయకులు కూరగాయలకు కొమురయ్య, చిలుక రమేష్, కనికరపు రాకేష్, నాగం కుమార్, పులి రాంబాబు, ముప్పిడి శ్రీనివాస్, గూడూరి మధు, అన్నారం శ్రీనివాస్, సాబీర్, నాగుల రాము, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, తోట రాజు అంబాటి చందు, చిలువేరి శ్రీనివాస్, బొజ్జ భారతి, కొక్కుల బాలకృష్ణ, నాగుల విష్ణు, దైత కుమార్, గురువయ్య, బొజ్జ మల్లేశం, గుర్రం తిరుపతి, రాగిరి నాగరాజు, రాజు, వెంకన్న, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని వీణవంక సెక్టర్ పరిధిలో గల హిమ్మత్ నగర్, శ్రీరాముల పేట అంగన్ వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను అంగన్ వాడి టీచర్లు, తల్లులను సమావేశపరిచి ఘనం గా జరుపుకున్నారు. తల్లిపాల వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు ప్రతి సంవత్సరం జరుగుతుండగా, ఈ సంవత్సరం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్ వాడి కేంద్రాలలో తల్లులతో సమావే శపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే తల్లి రొమ్ము నుండి స్రవించే ద్రవాన్ని ముర్రు పాలు అంటారని, పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని, అప్పుడే పుట్టిన బిడ్డ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని, తల్లిపాలలో కే విటమిన్ పుష్కలంగా లభిస్తుందని, ప్రోటీన్లు మెదడు అభివృద్ధి చెందడంతో చురుకుగా ఉంటా రని, చిన్నారులకు ఆరు నెలల వరకు తల్లిపాల తో అన్ని అవసరాలు తీరుతాయని, తల్లిపాలు పెరుగుదల లోపం లేకుండా కాపాడతాయని, తల్లిపాల ద్వారా రక్తహీనత బిడ్డకు రాదని, క్యాల్షియం, ఇనుము తల్లిపాల ద్వారా బిడ్డకు అందుతుందని, తల్లిపాలతో చిన్నారులు ఆరోగ్యవం తులవుతారని, ప్రతి తల్లి పాలు ఇవ్వడం ద్వారా తన అందాన్ని కోల్పోదని, బిడ్డ ఆరోగ్య భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని పాలు ఇవ్వాలని, పుట్టిన బిడ్డకు పాలిచ్చేటప్పుడు తల్లి ఏ విధంగా ఉండాలో సూచనలు, సలహాలు, సందేహాలపై సమాధానాలను గర్భిణీలకు, తల్లులకు వివరించారు. ఈ తల్లిపాల వారోత్సవాలలో అంగన్ వాడి టీచర్లు, ఆశాలు, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల వాసికి ప్రకృతి సేవ రాష్ట్ర పురస్కారం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రేమికుడు దొబ్బల ప్రకాష్ కు తెలంగాణ రాష్ట్ర పర్యావరణ ప్రేమికుల సదస్సులో ప్రకృతి సేవా రాష్ట్ర పురస్కారం అందుకున్నాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మానుకోట ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో హరిత మిత్ర అవార్డు గ్రహీత పర్యావరణ ప్రేమికుడు దైద వెంకన్న రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రేమికుల సదస్సును నిర్వహించారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రకృతి ప్రేమికుల సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో ప్రతి జిల్లా నుండి ప్రకృతి ప్రేమికులను ఆహ్వానించి రాష్ట్రస్థాయి సేవా పురస్కారాన్ని అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ ప్రకృతి ప్రకాష్ పర్యావరణం పరిరక్షణకు ఆయన చేస్తున్న సేవలను గుర్తించి మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మొక్కల వెంకటయ్య,డాక్టర్ నర్మద,జలగం వీరస్వామి,డాక్టర్ కమలారాణి ల చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కరాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పురస్కరణ అందుకున్న ప్రకృతి ప్రకాష్ ను జిల్లాకు చెందిన పలువురు నాయకులు అభినందించారు. పర్యావరణ పరిరక్షణ తోనే జీవకోటి మనుగడ ఇంకా కొనసాగుతుందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## రాజన్న సేవలో ఎమ్మెల్యే, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ యేలేటి మహేశ్వర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం నిర్మల్ ఎమ్మెల్యే, బిజెపి అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ యేలేటి మహేశ్వర్ రెడ్డిలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకునే ముందు కోడెమొక్కు చెల్లించుకున్నారు.ఎమ్మెల్యే దంపతులు స్వామివారి దర్శనం చేసుకొనిన అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేశారు.వీరి వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ,ఆలయ పర్యవేక్షకులు అలి శంకర్, సంకపల్లి పవన్ ,శ్రీనివాస్ రెడ్డి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ప్రతాప రామకృష్ణ మరియు రేగుల మల్లికార్జున్ ఉన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- మానకొండూరు ఎమ్మెల్యే. డా. కవ్వంపెల్లి సత్యనారాయణ. - మిడ్ మానేరు నుండి అన్నపూర్ణ కు జలాలు.**

**- నీటి పంపింగ్ కై రెండు మోటార్స్ ఆన్ - 6400ల క్యూ సెక్కుల నీటి విడుదల**

**సూర్య, ఇల్లంతకుంట**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండలంలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుండి అన్నపూర్ణ (అనంతగిరి)జలాశయం లోకి రెండు మోటార్ లు స్విచ్ ఆన్ చేసి నీటి పంపింగ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. రెండు పంపుల ద్వారా 6400 క్యూసెక్కుల నీరు అన్నపూర్ణ రిజర్వయర్ లోకి పంపింగ్ జరుగుతుంది. అనంతరం ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈసారి



ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడం వల్ల, రైతులకు సాగునీరు కోసం ఎగువన ఉన్న ప్రాజెక్టు ల నుండి నీటి పంపింగ్ చేయబడుతుందన్నారు. అన్నపూర్ణ జాలాశయాన్నీ నింపి ఇక్కడి ప్రాంత ప్రజలకు నీరు అందించిన తర్వాతనే దిగువకు నీటి ని పంపించాలని నీటి పారదలశాఖ ఉన్నతధికారుల చెప్పినట్టు తెలిపారు.గత యాసంగి లో ఇక్కడ నీటిని ఇతర జాలాశయాలకు పంపింగ్ చేయడం మూలనే ఈ ప్రాంత రైతులకు ఇబ్బంది జరిగిందన్నారు. అలాంటి పునరావృతం జరగకుండా చూడాలని అధికారులని అదేశించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిపి ఉట్కూరి వెంకటరమణారెడ్డి,ఏ ఇ సమరసేన,మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, అధికార ప్రతినిధి పసుల వెంకటి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం మంత్రి శ్రీధర్ బాబు అమెరికా పర్యటన

**- ఘనస్వాగతం పలికిన అమెరికన్ ఎంబసీ అధికారులు**

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అమెరికా పర్యటకు వెళ్ళారు. అమెరికా చేరిన వారికి ఎంబసీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వారంరోజుల పాటు అమెరికా లోని పలు సంస్థల ప్రతినిధులతో తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు వీరు చర్చలు జరు పనున్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడానికే తొలి ప్రాధాన్యత గా ఇస్తున్నామని, అందులో భాగంగానే రాష్ట్రంలో అధికంగా పెట్టుబడులను ఆహ్వానించడం జరుగుతుందని, తప్పకుండా ఎక్కువ పెట్టుబడులను రాష్ట్రానికి తేవడంలో తాము సఫలీకృతం అవుతామని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వీణవంకలో స్వచ్ఛదనం - పచ్చదనం

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం స్పెషల్ ఆఫీసర్ డి. కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం నుండి ఐదు రోజుల వరకు స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని, మొదటి రోజు వీణవంక గ్రామపంచాయతీ నుండి బస్టాండ్ ఆవరణ వరకు ర్యాలీగా వెళ్లారు. రోడ్లు శుభ్రపరచుట, దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ నీరు నిలువ ఉన్న దగ్గర వేయడం, అంగన్ వాడి సెంటర్ ను సందర్శించడం, ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజన్ వ్యాధులు రాకుండా ఉండడం కోసం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంపీఓ సురేందర్, అబ్దుల్ అఖిమ్, కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, హెచ్ఎం పులి అశోక్ రెడ్డి, అంగన్ వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పాలు పిల్లలకు శ్రేష్టమైనవి

**- సి. డి.పి. ఓ. సుగుణ**

**సూర్య, హుజురాబాద్**



ప్రపంచంలో పిల్లలకు తల్లిపాలకు మించిన శ్రేష్టమైనవి లేవని, పుట్టిన పిల్లలకు గంటలోగా ముర్రుపాలు తాగించాలని హుజురాబాద్ సిడిపివో సుగుణ అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలును పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటుందని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పిల్లలకు తాగించాలని అన్నారు. హుజురాబాద్ అంగన్వాడీ కేంద్రం 2 , సివిల్ హాస్పిటల్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పలు అంశాలపై ఆమె సూచనలు ఇచ్చారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ , పోషణ్ అభియాన్ సిబ్బంది ,అంగన్వాడి టీచర్లు జయ, అరుణ, పద్మ ,సుకన్య, సబిత పావని, సంధ్య, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం లో ప్రజలు భాగస్వాములు కావాలి..

**- మండల ప్రత్యేక అధికారి మచ్చ గీతా..**

**సూర్య బోయినపల్లి**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్ఛదనంలో ప్రజలు భాగస్వాములై విజయ వంతం చేయాలని డిప్యూటీ సీఈవో మచ్చ గీత కోరారు . బోయినపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి మచ్చ గీతా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మహిళా సంఘాల సభ్యులతో ప్రభుత్వ పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు పచ్ఛదనం పై స్లొగన్స్ ఇస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మచ్చ గీత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని అన్నారు .ఈ నెల 5 నుండి 9 వరకు ఐదు రోజుల పాటు జరిగే వివిధ కార్యక్రమాల్లో ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, ఏపీవో సబిత, మహిళ సంఘాల అధ్యక్షులు, ఐకెపి సీసీలు, వివో ఏలు పాఠశాల ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి రెయిన్ కొట్స్ అందజేత

**- కాంగ్రెస్ నాయకులు దయ్యాల రాజశేఖర్**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామపంచాయతీ సిబ్బందికి సోమవారం కాంగ్రెస్ నాయకులు దయ్యాల రాజశేఖర్ రెయిన్ కొట్స్ అందజేశారు .అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామామములో నిత్యం ఎండాకు, వానకు సేవ చేస్తూ వారి కర్తవ్యంని సక్రమంగా నిర్వహిస్తూ ఊరిని పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే తమ ఆరోగ్యంగా భావిస్తూ పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది కీ రెయిన్ కోట్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రమేష్ , కార్యదర్శి మల్లేష్, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ ,కారోబార్ చేలిమల్ల బాబు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు అందజేత

**సూర్య తంగళ్లపల్లి**



సారంపల్లి ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతనం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలను జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మునిగెల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఫ్యాడ్,పెన్, పెన్సిలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగ్గిల రాములు,మైనార్టీ సెల్ నాయకులు హనీఫ్, గంగారం, కిషన్, ఆనందం,దేవదాస్,అభిషేక్ పాఠశాల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## నేడు రైతు వేదిక వద్ద శాస్త్రవేత్తలతో ముఖాముఖి

**సూర్య బోయినపల్లి**

రైతు నేస్తం శాస్త్ర వేత్తలతో వాతావరణాన్ని, పంట కాలాన్ని అనుసరించి రైతులు తీసుకునే చర్యల గురించి రైతులకు ముఖాముఖీ అనే కార్యక్రమం కోదురుపాక రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం ఉదయం 9.30 గంటల నుండి నిర్వహించ బడుతుంది. ౖతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రణీత సోమవారం ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.



## స్వచ్ఛదనం పచ్చదనం పై విద్యార్థుల ర్యాలీ

**సూర్య బోయిన్పల్లి**

బోయినపల్లి మండలంలోని విలా సాగర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం స్వచ్ఛదనం ,పచ్ఛదనం పై అవగాహన కల్పించేందుకు ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి వ్యాధుల నివారణకు పాటుపడాలని , ప్రతి ఒక్కరు గ్రామంలో చెట్లు నాటి పచ్ఛదన వాతావరణం కల్పించేందుకు కృషి చేయాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి అరుణ జ్యోతి గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,ఆమ్మ ఆదర్శ కమీటి అధ్యక్షురాలు సుజాత,ఉపాధ్యాయులు,ఏ ఎన్ఎం లు, గ్రామ యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



జిల్లాలోని అన్ని రంగాల కార్మిక సమస్యలను పరిష్కరించుటకై కార్మిక సంఘాల ప్రతి నిధులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా అంటేనే కార్మిక క్షేత్రం అని జిల్లా వ్యాప్తంగా సంఘటిత, అసంఘటి రంగాలలో దాదాపు 1,80,000 మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరందరూ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ప్రధానంగా బీడీ, పవర్లూమ్,హమాలీ,భవన నిర్మాణ, గ్రామపంచాయతీ,మున్సిపల్,ఆశా,అంగన్వాడీ,మధ్యాహ్న భోజనం, ఐకేపీ వివోఏలు,ట్రాన్స్పోర్ట్, మిషన్ భగీరథ కార్మికులు,మిగతా రంగాలలో పనిచేస్తున్నా కార్మికుల సమస్యలపై సంబంధిత అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్న ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి అన్నదాస్ గణేష్ పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం సిరిసిల్లలో కేరళలో వరద బాధితుల సహయార్థం విరాళాలు సేకరణ ప్రారంభించారు. కేరళలోని వైయనాడ్ పట్టణములో తుఫాన్ వల్ల కొండ చీరలు విరిగి పడి సుమారు 300 మంది వృత్తి వాత పడిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో ఎంతో మందికి గాయాలు అవడంతోపాటు పెద్ద ఎత్తున ఆస్తి నష్టం కూడా సంభవించింది. సర్వం కోల్పోయి నిసహాయ స్థితిలో ఉన్న వైనాడ్ బాధితులను ఆదుకునేందుకు పార్టీ పిలుపు మేరకు విరాళాలు సేకరిస్తున్నామని సిపిఎం పార్టీ నాయకులు మూషం రమేష్ వెల్లడించారు.సిరిసిల్ల ప్రజల నుండి సేకరించిన విరాళాలను మొత్తం సిపిఎం రాష్ట్ర కమిటీ కేరళ వరద బాధితులకు అందించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొడం రమణ,సురంపద్మ,అన్నల్ దాస్ గణేష్, సిరిమల సత్యం, బెజగం సురేష్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూలుకు ఎంపికైన లిఖితను అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

**సూర్య బోయినపల్లి..**



తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హాకీంపేటలో నాలుగవ తరగతి ప్రవేశానికి బోయినపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థిని మొగులోజి లికిత ఎంపికైన సందర్భం గా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందిస్తూ 5000రూ" అందజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిల్లా ఆనందం, ప్రిన్సిపాల్ చంద్రమౌళి, విద్యార్థిని తల్లిదండ్రులు మానస గంగా చారి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి , ఎండి బాబు , నక్క శ్రీకాంత్ లు అభినందించారు.

# స్వచ్ఛదనం, పచ్చదనంలో భాగస్వాములు కావాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - మల్లారం గ్రామంలో మొక్కలు నాటిన ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ :**

వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పాఠశాల విద్యార్థులతో గ్రామస్తులతో అధికారులతో కలిసి ర్యాలీగా వెళ్లి మొక్కలను నాటారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దవాఖానకి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలసిందిగా కోరారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఆరోగ్య బారిన పడకుండా ఉంటారని, గతంలో వనమహోత్సవంలో కూడా చెట్లను పెంపొందించుకునే కార్యక్రమాన్ని చేపట్టాం అని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటుతూ వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాల్సిందిగా కోరారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఫీడర్ ఛానల్ కు సంబంధించి



ఇబ్బందులు ఉందన్నారు. అధికారులతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే ఇబ్బందులను పరిష్కరించుకుందామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని, ప్రజా ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా పల్లె దవాఖాన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని, గతంలో రైతులకు ఉచిత కరెంటు అందించాం ప్రస్తుతం రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీని అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పావలా పావలా రుణమాఫీ చేశారని, నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఏకకాలంలో రుణమాఫీ చేశామన్నారు.

రైతులు ఏది అడిగిన చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు కేటాయించామని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో రాజన్న ఆలయానికి అనా పైసా కూడా కేటాయించలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, గత ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జోకుడు ఎలా ఉండేదో ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో జోకుడు ఏ విధంగా ఉందో రైతాంగం గమనించారన్నారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 7 వ తేదీన వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, 8వ తేదీన చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీనికి అర్హులైన వారి ఎంపికకు క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన దివ్యాంగులు ఆయా ప్రాంతాల్లో నిర్వహించనున్న క్యాంపులకు హాజరై ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



## రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనం కౌంటర్ ను పరిశీలించిన ఆర్డీఓ రాజేశ్వర్

**సూర్య వేములవాడ:**

రాజన్న ఆలయ భక్తుల సౌకర్యార్థం సోమవారం ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి కలసి బ్రేక్ దర్శనం ప్రారంభించారు, ఈ నేపథ్యంలో స్థానిక ఆర్డిఓ రాజేశ్వర్ బ్రేక్ దర్శనం కౌంటర్ ను పరిశీలించి, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరీ శ్రీరాములు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొదటి రోజు బ్రేక్ దర్శనం ద్వారా 96 టిక్కెట్లుద్వారా 28 వేల 800 రూపాయిల ఆదాయం సమకూరింది. వీరి వెంట ఈఓ సిసి ఎడ్ల శివ,పొలీసాని రాజు ఉన్నారు.



## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన..

**-హలో మాల- చలో ఢిల్లీ ని విజయవంతం చేయండి.**

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య గంభీరావుపేట**

ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పలువురు నిరసన తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోసల చంద్ర మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు పాలకులు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. వర్గీకరణను పూర్తిగా విరమించుకోవాలని నినాదాలు చేశారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని బిజెపి నాయకులు ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామని హెచ్చరించారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాల మాల ఉపకులాల సంఘాలు సుప్రీంకోర్టు తీర్పున పరిశీలించి తగు రాజ్యాంగబద్ధమైన న్యాయం చేయాలని కోరారు. 11,12 తేదీలలో హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ తీర్పు ను సుప్రీంకోర్టు (11 )మంది న్యాయమూర్తి ల ధర్మాసనం నకు పునః పరిశీలన నిమిత్తం పంపాలని కోరారు . సుప్రీంకోర్టు తీర్పుతో రిజర్వేషన్లు అవసరమైన వారిలో90 శాతం మందికి అన్యాయం జరుగుతుందని తెలిపారు దీనిపై బిజెపి . కాంగ్రెస్ వైఖరిని తప్పు పట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయడానికి తీవ్రంగా ఖండించారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగదండి స్వామి బండ రమేష్ నల్ల రాజ్ కుమార్ జాతీయ మాలల ఐక్యవేదిక నాయకులు శివ శ్రీనివాస్ కుమార్ జేల్లా బూదయ్య తుమ్మల మల్లయ్య గొర్రె కిశోర్ నాందేడ్ అనిల్ కుమార్ బోయన్న గారి రాజనర్స్ కాదరి సత్యం జేల్లా రాజ్ కుమార్ జేల్లా రమేష్ జక్కుల నర్సింలు దోసల రామచంద్రం బండి రాజు కిషన్ ఎగదండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజావాణి

**సూర్య కరీంనగర్ టౌన్**

టీజీ ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం రోజున విద్యుత్ ప్రజావాణి నిర్వహించడం జరిగింది.ఈ విద్యుత్ ప్రజావాణి కి వినియోగదారుల నుండి వచ్చిన 8 ఫిర్యాదులను తీసుకొని వాటిని సంబంధిత సెక్షన్లకు కార్యాలయాలకు పంపించి తక్షణమే పరిష్కారం చేస్తామని అన్నారు. 05 దరఖాస్తులు సర్కిల్ ఆఫీస్కు వచ్చినయి, 03 టౌన్ డివిజన్ కు, వచ్చినాయి . ఈ కార్యక్రమంలో DE T P.Vijender Reddy, ADE స్వప్న, ఎస్సే ఓ ఏ రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## రామగిరి సేవ సమితి ఆధ్వర్యంలో అనారోగ్య బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.

**-ప్రతి ఒక్కరూ సేవ తత్వాన్ని అలవరుచుకోవాలి.**

**-మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ:**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో కడారి మల్లయ్య అనారోగ్యంతో బాధ పడుతున్నాడని వారి కుటుంబ సభ్యులు మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డికి తెలియ జేయడంతో వెంటనే స్పందించి రామగిరి సేవా సమితి సభ్యుల సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న కడారి మల్లయ్య కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం రామగిరి సేవా సమితి సభ్యులు గంట వెంకట రమణారెడ్డి,మామిడి హరీష్ కొయ్యడ పరుశురాం,పొట్టాల అంజి,రాజు,అప్పల కుమార్ రొడ్డ వైకుంఠం,కొప్పుల సునీల్ కొప్పుల సంతోష్,బోనాల వెంకటస్వామి,కోలేటి శేఖర్ వారి సహకారంతో కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని తోటి మానవునికి సేవ చేస్తే ఆ మాదవునికి చేసుకున్నట్లే అని మరియు ప్రతి ఒక్కరి సేవ స్ఫూర్తిని అలవారుచుకొని సేవ మార్గం వైపు నడవాలని అన్నారు.రామగిరి సేవ సమితి సభ్యుల సహకారం మరువ లేనిది అని సేవ చేసే అదృష్టం నాకు దొరికినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వేము కనకయ్య, మెట్టు ప్రభాకర్,ఆర్ల రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన డిఎసి సి పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



గత 15 రోజులుగా మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న టిజి డిఎసి సి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. రామగిరి పోలీసుల బందోబస్తు నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలను పర్యవేక్షించేందుకు జిల్లా విద్యాధికారి నియమించిన ప్రత్యేక పరిశీలకుని పర్యవేక్షణలో పరీక్షలు జరిగాయి. చివరి రోజున జరిగిన పరీక్షలో ఉదయం100 మందికి గాను 68 మంది హజరైనారు. సాయంత్రం 102 మందికి 81 మంది పరీక్ష వ్రాసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. జిల్లా విద్యాధికారి, పోలీసు ఉన్నతాధికారులు సైతం పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.



## పట్టణం లో కుక్కల,కోతుల బెడద తొలగించాలి

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో కుక్కలు,కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటి బెడదని తొలగించాలని కోరుతూ బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, మున్సిపల్ తరుపున ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని,అత్యవసరంగా చర్యలు చేపట్టాలని,లేని యెడల కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపడుతామని మున్సిపల్ కమీషనర్ కు బీఆరెస్ కౌన్సిలర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్ రెడ్డి,మారంపెల్లి సాయికుమార్,కన్నాక మహేంధర్,వల్లకొండ మహేష్ గౌడ్,నాయకులు శ్రీరాముల సత్యనారాయణ,అనిల్ లు పాల్గొన్నారు.



## కరాటే శిక్షణతో ఆత్మ రక్షణ, శరీరక దారుద్యం ఏర్పడుతుంది

**- ఎస్ ఐ జి. అనూష**

**సూర్య, చొప్పదండి**

విద్యార్థులు కరాటే శిక్షణ తీసుకోవాలని తద్వారా ఆత్మ రక్షణ, శరీరక దారుద్యం ఏర్పడుతుందని ఎస్ ఐ జి. అనూష అన్నారు.నల్గొండ జిల్లా నకిరేకల్ లో జరిగిన 38 వ షోటాఖాన్ కరాటే ఛాంపియన్ పోటీల్ల్ చొప్పదండి లిటిల్స్ ఐలాండ్ హై స్కూల్ విద్యార్థులు పి. హర్షవర్ధన్, కే. సహస్ర,ఏ. అరవింద్,బౌంజ్,ఎం. నీరజ,బి. శ్రీ హిత,వై. రిశ్వంత్,బి. సాయి చరణ్, తదితర విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఓవర్ ఛాంపియన్ షిప్ గెలుపొందారు. ఈ విద్యార్థులను ఎస్ ఐ అభినందించారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ కే. రవి కుమార్,కరాటే శిక్షకుడు సుంకె రాజు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.